VISALAANDHRA Phone 5301 ఉదయం * * Regd No. H. 201

విశాలాంధ్ర

702863

సంపుటి 18 సంచిక 209] విజయవాడ 30—10—1968 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు	ఆదివారం సంచిక 15 పైసలు	
	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 58-00
6 నెలలకు	రు. 22-00	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	రు. 14-50
నెలకు	రు. 3-75	రు. 5-00

ఆయూబ్ ఆత్మకథకు రు. 1 కోటీ 30 లక్షల రాయల్టీ

న్యూఢిల్లీ, అక్టోబరు 29

పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ ఆత్మకథ "ఫ్రెండ్స్ అండ్ నాట్ మాస్టర్స్"పై గత రెండేళ్ళలో వచ్చిన రాయల్టీ మొత్తం రు. 1 కోటీ 30 లక్షలను ఒక విద్యాసంస్థకు విరాళంగా ఇచ్చారని పాక్ రేడియో నేరు వెల్లడించింది.

సోషలిస్టు వ్యవస్థలో అంతర్భాగంగానే జెకోస్లవేకియా పురోగతి

జెక్ రిపబ్లిక్ 50వ వార్షికోత్సవ సందర్భంగా స్వబోదా, డూబ్‌చెక్‌ల ఉద్ఘాటన

జనవరి అనంతరం ప్రారంభమైన విధానాలు కొనసాగుతాయని స్పష్టీకరణ

స్వబోదా

డూబ్‌చెక్

ప్రాగ్, అక్టోబరు 28

జనవరిలో ప్రారంభం అయిన విధానాలు కొనసాగిస్తామనీ, అందుకు తగిన రక్షణలు కల్పిస్తామని జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అలెగ్జాండర్ డూబ్‌చెక్ నే డిక్కడ వాగ్దానం చేశారు.

సోవియట్ యూనియన్, యితర సోషలిస్టు దేశాలతో జెక్ కువున్న సంబంధం యాదృచ్ఛికమైనదికాదనీ అది కీలకమైన చారిత్రక అవస్యకత అని ఆయన అన్నారు,

జెకోస్లోవేకియా రిపబ్లిక్ 50 వ వార్షికోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం రాడాకాని కోటలో జాతీయ అసెంబ్లీ, కమ్యూనిస్టుపార్టీ, జాతీయ సంఘటనకేంద్ర కమిటీల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన యీ విషయం చెప్పారు.

అగస్టు పరిణామాల పరితంగా పార్టీ శ్రీప్రసరిస్తేనని మెదర్కొంటున్నప్పటికి జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించడం ప్రతి కమ్యూనిస్టు యొక్క కర్తవ్యం కమ్యూనిస్టులపై దేనికి విశ్వాసం వుంది. దేశప్రజలకి ద్రోహం చేయకోమని మనం వాగ్దానం చేసి ఉన్నాము అని ఆయన అన్నారు.

స్వబోదా ప్రసంగం

జనవరిలో ఆమలుపరించిన విధానాలోని నాశనమైన సోషలిస్టు స్వభావం. జెకోస్లోవేకియాపురోగతి కిగాయుంటుందని జెకోస్లోవేకియాఅధ్యక్షుడుస్వబోదా అన్నారు.

మన అంతర్జాతీయదార్యతలవల్ల మనకుంటి చిత్తశుద్ధి యీ క్రమాన్ని కొనసాగించడానికి అవుమతించగలదని ఆయన అన్నారు.

సోషలిస్టువ్యవస్థలో జెకోస్లోవేకియాయున్న స్థానం, సోవియట్‌యూనియన్‌తో దానికున్న దృఢమైన స్నేహం భవిష్యత్తులో గూడా కొనసాగుతుందని అన్నారు.

జెకోస్లోవేకియా ప్రజలు పోరాటంచేసి రిపబ్లిక్‌ను రూపొందించారు, అయితే స్వతంత్ర జెకోస్లోవేకియా రూపొందిన దానికి సోవియట్ "అక్టోబర్ విప్లవం" సృష్టించిన అనుకూల పరిస్థితులు మరచిపోవడం చారిత్రక మైన పొరపాటు అవుతుందని ఆయన అన్నారు.

జెక్ రిపబ్లిక్ అవతరణకు పాశ్చాత్య రాజ్యాలు రోష్టర్డాయనే కట్టురథలను ఆయన ఖండించారు.

ఆయన యింకా యిలా అన్నారు.

అంతే సుటుగా లేని పరిస్థితులలో "జెక్ రిపబ్లిక్ 50 వార్షికోత్సవం జరుపుకొంటున్నాము. ఈ పరిస్థితులలో మనం చేయాల్సిన కర్తవ్యాలు చాలా వున్నాయి.

మనదేశాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన శ్రద్ధాసక్తులు. ప్రవేశపెడ్డ కమ్యూనిస్టు వ్యవస్థ ప్రయోజనాలు, అవసరాలు సమన్వయం చేసుకొంటూ తొందరపాటు చర్యలు, కల్పిత కథలు కాకుండా సిద్ధాంతాలు గమనిస్తూ దృఢసంకల్పంతో మనం ముందుకు పోవాలి.

ఈ మార్గంలో మనం యిప్పటికే కొన్ని చర్యలు తీసుకొన్నాము. జంపగొంపలేకుండా యీమధ్యలు తీసుకొన్నాము. మరింత బాగా గమించాలంటే యివి ప్రధాన పోపాలని తెలుసుకొనే మనం యీ చర్యలు తీసుకొన్నాము.

మన అభివృద్ధికి చక్రధారణని కల్పించిన పొరపాట్లు.హానికరమైనధోరణులు.ప్రధాన ఆరోగ్యకరమైన ధోరణి మన చోదక శక్తిగా వుంటుంది."

50 సంవత్సరాల జెకోస్లోవేకియా అభివృద్ధిని సమీక్షిస్తూ మ్యూనిచ్ ఒప్పందకు ముందున్న "అశాంతి బలహీనత" స్లోవాక్ సమస్యలు స్వబోదా అన్నారు.

ఈ వ్యవస్థ స్లోవాక్ అభివృద్ధి, విముక్తిని అంగీకరించలేదని అన్నారు.

"మనం ప్రారంభిస్తున్న నూతన ఫెడరల్ రాజ్యాంగ యంత్రం మన జాతుల సంబంధాలలో పునాదిరాయి కాగలదు" అని ఆయన అన్నారు.

"జెక్‌లు లేకుండా స్లోవాక్ ప్రజలుండ లేరు. అలాగే స్లోవాక్ జాతీయులు లేకుండా జెక్ జాతి యుండలేదు" అని అన్నారు.

జెకోస్లోవేకియా మాజీ అధ్యక్షులైన థామస్ మాసరిక్ ఎడ్వర్డ్‌బెనిస్, మిలాన్ రాస్టిస్‌లావ్ స్వపానిక్‌కి మెంటో గోట్వాల్డ్ అందోళనపాటికిలకుఆయన నేజేలర్పించారు.

పోడ్గోర్నీ సందేశం

మాస్కో, అక్టోబరు 28

జెకోస్లోవేకియా 50 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ జెక్ అధ్యక్షుడు స్వబోదాకు శుభాకాంక్షల సందేశం పంపారు.

కొందిశీకులకు బిరాస సహాయం

జెనీవా, అక్టోబరు 28

కాందిశీకుల వ్యవహారాలు పరిశీలించే బిరాస హైకమిషనర్ కార్యవర్గం. 1969 సంవత్సరానికి చెందిన 58 లక్షల డాలర్ల బడ్జెట్‌ను నేడిక్కడ ఆమోదించింది. ఇందులో కొంతభాగం ఆఫ్రికాకు యివ్వబడుతుంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

విజయవాడలో నవంబరు 5, 6 తేదీలలో

హైదరాబాద్, అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం విజయవాడలో నవంబరు 5, 6 తేదీలలో జరుగుతుందని ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రాజేశ్వరరెడ్డి ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం 5 వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రారంభమౌతుంది.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు

ఐక్యసంఘటనకు పూర్తి మెజారిటీ

మొత్తం 120 స్థానాలలో ఐక్యసంఘటనకు 68 లభ్యం, కాంగ్రెస్‌కు 52

మద్రాసు, అక్టోబరు 29

మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్‌కు ఆదివారం నాడు జరిగిన ఎన్నికలలో డి ఎం. కె. తదితర పక్షాలతో ఏర్పడిన ఐక్యసంఘటనకు పూర్తి మెజారిటీ లభించింది.

ఐక్యసంఘటనకు 68 స్థానాలు (సీటు 1, కొయంబత్తూర్ పార్టీ సీటు 1 తో ఉన్నాయి.) కాంగ్రెసుకు 52 స్థానాలు లభించాయి.

కాంగ్రెసు	-	52
ముస్లింలీగ్	-	7
స్వతంత్ర	-	3
కమ్యూనిస్టుపార్టీ	-	1
మార్క్సిస్టుపార్టీ	-	1

(మిగతా 2 వ పేజీలో)

విభిన్నపక్షాల ఎన్నికల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

డి ఎం కె : 58 (ఇందులో డి ఎం కె గుర్తుపైనే పోటీ చేసిన తమిళ అనుసంధానం

ఇండోనేషియాలో నలుగురు కమ్యూనిస్టునాయకులఉరితీత

సైనిక నియంత సుహార్తో దారుణ చర్య

జకార్తా, అక్టోబరు 29

1965 సైనిక తిరుగుబాటులో పాల్గొన్నారన్న ఆరోపణలో ఇండోనేషియాకమ్యూనిస్టు నాయకులు నలుగురిని, ఒక సైనికాధికారిని నేడు ఉరితీసినట్లు సైనిక వర్గాలు తెలియచేశాయి.

వీరిలో డాక్టర్. సూడిసమన్, న్యోనో పిర్జో, బ్రిగేడియర్ జనరల్ సుపార్జోతో వున్నారని తెలియచేశాయి.

జకార్తాలోని ఒక ద్వీపంలో వీరిని కాల్చి తుంపారని తెలుస్తున్నది. కమ్యూనిస్టు నాయకులకు క్షమాదానం ప్రకటించవలసిందిగా సుహార్తోకు సోవియట్ అధ్యక్షుడు పొడ్గోర్నీ యిటీవల విజ్ఞప్తి చేసినా, ఖాతరు చెయ్యకుండా సైనిక ప్రభుత్వం యీ ఘాతుకానికి ఒడిగట్టింది.

తెలంగాణాలో మొలిబ్డెనైట్ నిధులు

హైదరాబాద్, అక్టోబరు 29

మెట్రిక్ టన్నుకి రు. 90,000 లు పెట్టి కొనుక్కోవలసి వస్తున్న మొలిబ్డెనైట్ అనే ఖనిజమైన ముడి ఖనిజం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మెదక్, కరీంనగర్ జిల్లాల్లో యిటీవల కనుగొనబడింది.

ఈ ముడి ఖనిజం కాంసిల్సును రక్షణ శాఖ పరిశోధనాలయానికి ఎనాలిసిస్‌కోసం పంపారు. మొలిబ్డెనైట్ ఖనిజం రాయి రూపంలో ఉంటుంది. మొలిబ్డెనైట్ నుండి తియ్యబడిన మొలిబ్డెనమ్ అనే లోహం స్టీల్ అల్లాయిని తయారు చేయడంలో ఉపయోగిస్తుంది.

తుపాకి గుండ్లను తయారు చెయ్యడంలో రక్షణ శాఖకు ఉపయోగపడే యీ ఖనిజాన్ని ప్రస్తుతం రెవదాసుండి భారత్ దిగుమతి చేసుకుంటోంది.

ఆంధ్రదేశంలో యీఖనిజం ఎక్కడెక్కడ ఉందో పరిశీలించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర భూగర్భ పరిశోధన బాబ్ రెక్టరు శ్రీ శ్రీనివాసన్ తెలియచేశారు.

సిరియా అధ్యక్షునిచే మంత్రివర్గం ఏర్పాటు

డెమాస్కస్, అక్టోబరు 29

సిరియా అధ్యక్షుడే ప్రధాని మరియు హోంస్టీకరించి 23 మంది సభ్యులుగల మంత్రివర్గాన్ని నేడు ఏర్పాటు చేశారు.

ఉగ్రవాద పార్టీకి శ్రీ వెంకటప్పయ్య రాజీనామా

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, అక్టోబరు 29

విశాఖజిల్లా ఉగ్రవాద పార్టీ నాయకుడు శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్య ఉగ్రవాద పార్టీకి రాజీనామా యిచ్చారు.

అనారోగ్య, ఆర్థిక ఇబ్బందుల కారణంగా, తాను రాజకీయాలనుండి విరమించుకొంటున్నట్లు శ్రీ వెంకటప్పయ్య మిత్రులతో చెబుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీని శ్రీ సుందరయ్యవర్గం చీల్చిన సమయంలో, శ్రీ వెంకటప్పయ్య శ్రీ సుందరయ్యవర్గంతో కలసిపోయారు. ఆ తర్వాత మార్క్సిస్టుపార్టీ నుండి శ్రీ నాగిరెడ్డి నాయకత్వాన ఉగ్రవాదులు చీలినప్పుడు, శ్రీ వెంకటప్పయ్య ఉగ్రవాదుల పక్షాన చేరారు. ఉగ్రవాదులపార్టీకి విశాఖజిల్లా కార్యదర్శిగా శ్రీ వెంకటప్పయ్య ఉంటున్నారు.

కాంగ్రెసు నాయకుల ఆరోపణలకు నంబూద్రిపాద్ ఖండన

తిరువనంతపురం, అక్టోబరు 29

అక్టోబరు 23 వ తేదీన మార్క్సిస్టు పార్టీ జరిపిన కేంద్ర వ్యతిరేక ఆందోళనవల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలు కొరవడ్డాయన్న కాంగ్రెసు ఆరోపణను కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ తీవ్రంగా ఖండించారు.

నేడురాష్ట్రఅసెంబ్లీలోకాంగ్రెసుపార్టీనాయకుడు శ్రీ కె. కరుణాకరన్ ప్రవేశపెట్టిన కాల్‌అటెన్షన్ నోటీసు, వాయిదాతీర్మానాలను అనుమతించే విషయాలపై ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్ కాంగ్రెస్ ఆరోపణలను తిరస్కరించారు.

నేడ్డుంసు రగిలే విధంగా శత్రుత్వం చేయడం ప్రజలకు ఆమోదయోగ్యమని, కాని, ఉద్రిక్త పరిస్థితులను రెచ్చగొట్టడమని కాంగ్రెసు నాయకునికి ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ విజ్ఞప్తి చేశారు.

జపాన్ గుండెమార్పిడి రోగి మియుజికి మృతి

టోకియో, అక్టోబరు 29

జపానుకు చెందిన మొట్ట మొదటి గుండె మార్పిడి రోగి 18 ఏళ్ళ నోబుహో మియుజికి, గుండె మార్పిడి జరిగిన 83 రోజుల తదుపరి నేడిక్కడ మృతిచెందాడు.

ప్రసంగ గుండె మార్పిడి రోగుల్లో 30 వ వాడైన మియుజికి అకస్మాత్తుగా నేడు జబ్బు పడి మరణించాడని, సప్పోరో మెడికల్ కాలేజీ హాస్పిటల్ లక్షికారులు చెప్పారు.

బాంబు దాడుల పూర్తి విరమణకు అమెరికాప్రతిపాదన?

న్యూజిలాండు ప్రధాని ధృవీకరణ; వాషింగ్‌టన్ మౌనం

సైగాన్, అక్టోబరు 28

వియత్నాంలో పూర్తిగా బాంబుదాడుల విరమణ విషయమై అమెరికా హానోయికి కొన్ని రహస్య ప్రతిపాదనలు చేసిందని న్యూజిలాండ్ ప్రధాని కేకిహోలిమోన్ నేడు ధృవీకరించారు.

అయితే హానోయిఇందుకుఎట్టిసమాధానము ఇచ్చినట్లు సూచనలులేవని ఆయన అన్నారు.

వాషింగ్టన్‌లో జాన్సన్‌తో చర్చల అనంతరం పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ హోలియోన్ ఈ విషయాన్ని చెప్పారు.

వాషింగ్టన్ మౌనం

అమెరికా వియత్నాం శాంతిప్రయత్నాల కొనసాగింపు విషయమై వైట్‌హౌస్ అధికారులు ఎట్టి ప్రకటన చేయలేదు. అయితే హోలియోన్ ప్రకటన విషయమై అధికార ప్రతినిధులు బహిరంగంగానూ ప్రైవేటుగానూ ఇండించనుకూడాలేదు.

రాష్ట్రంలో నేరాల పెరుగుదల

హైదరాబాదు, అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్‌లో యీ సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో నేరాలు 5.7 శాతం పెరిగాయని తెలుస్తున్నది. గత సంవత్సరం మొదటి 9 మాసాల్లో 21,220 నేరాలు జరగ్గా, ప్రస్తుత సంవత్సరం మొదటి తొమ్మిది మాసాల్లో 22,450 నేరాలు జరిగాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

గత సంవత్సరం యిదే కాలంలో 721 హత్యలు జరుగగా, యీ సంవత్సరం 722 హత్యలు జరిగాయి.

కొట్లాటలు 1100 నుండి 1400 కు, దారి దొంగతనాలు 94 నుండి 110 కి పెరిగాయి.

శాస్త్రీయపద్ధతుల్లో నేరాలను కనిపెట్టటంలో ఆంధ్రప్రదేశ్ దేశం మొత్తంమీద ప్రథమ స్థానం వహించిందని తెలుస్తోంది.

అంక్టాడ్ దేశాల మంత్రులసమావేశం

అవసరమని బిరాసలో భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్ ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 28

ఢిల్లీలో జరిగిన రెండవ బి.రా.స వాణిజ్య అభివృద్ధి మహాసభలో అయా దేశాల మంత్రులు సాధ్యమైనకోవడంవల్ల మహాసభ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిందని భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు బిరాస సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

శ్రీ దినేష్‌సింగ్ ఢిల్లీలో జరిగిన పైమహాసభకు అధ్యక్షత వహించిన విషయం పాఠకులకు విదితమే. బిరాస సర్వసభ్య సమావేశానికి మహాసభపై రిపోర్టు నిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అసక్తి వున్న మంత్రుల అడ్‌హాక్ సమావేశం ఎరిపి తద్వారా బిరాస వాణిజ్యం అభివృద్ధి రెండవ మహాసభ ఏర్పరచినయంత్రాంగానికి లోపించిన రాజకీయ సమైక్యతాస్థానాన్ని చూపాలని ఆయన అన్నారు.

అంక్టాడ్‌లో అభివృద్ధి తగినంతగా లేకపోవటానికి కారణం రాజకీయ ధారణ తగినంతగా లేకపోవటమేనని ఆయన అన్నారు. ప్రస్తుత యంత్రాంగం చేసే పనిలోకూడా చాలా రంగాల్లో మంత్రుల సహకారం లేకపోవడంవల్లనే అవరోధం వాటిల్లిందని ఆయన అన్నారు.

బిరాస సర్వసభ్య సమావేశం ఆదేశాలు అమలుజరిపేందుకుగాను ఈవిధమైనమంత్రుల అడ్‌హాక్ సమావేశాన్ని జరిపేందుకు గాను తాను ఎప్పుడైనా ఎక్కడైనా సిద్ధంగా ఉండగలనని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ సహకారం విషయమై వర్తమానదేశాలు వ్యక్తపరచిన అసంతృప్తులు అంతర్జాతీయ సహకార పరిధానను సాధించేందుకు నష్టదాయకమని ఆయన అన్నారు.

అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలు తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని దృఢపరిచేవిగా మరింత బలహీన పరచేవని వర్తమాన దేశాలు భావిస్తున్నాయని ఆర్థికాభివృద్ధిపైవాడు పెట్టిన పెట్టుబడి మూలంగా వచ్చిన ఫలితాల విషయమైకూడా వాదు అసంతృప్తిని కనబర్చారని శ్రీ సింగ్ చెప్పారు.

ఈ దురభిప్రాయాలను, అపార్థాలను తొలగించవలసిన అవస్యకత ఎంతైనా వుంది.

అంక్టాడ్‌లో అభివృద్ధి ఇంత తక్కువగా ఉన్నందున గ్రూపుల ఏర్పాటే కారణమని వచ్చిన విమర్శను ప్రస్తావిస్తూ అంక్టాడ్ పూర్వం కూడా వర్తమాన దేశాలలో గ్రూపులున్నాయని చెప్పారు.

వర్తమాన దేశాలు మాత్రమే గ్రూపులేగాక వని గ్రూప్ విధానాలు కూడా కొన్ని పరిమితులు ఉంటాయనీ ఆయన చెప్పాడు.

రాష్ట్రమంతటా 2వ రోజున ఆర్.టి.సి. కార్మికుల నిరశనలు

విజయవాడ, అక్టోబరు 29

న్యాయపూరితమైన తమ డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాపితంగా ఆర్. టి. సి. కార్మికుల నిరాహారదీక్షలు నేడు రెండవరోజున కొనసాగుతున్నట్లు మా కార్యాలయానికందిన వార్తలు తెలుపుతున్నాయి.

విజయవాడలో ఆర్. టి. సి. నిరశన ప్రదానికి సంఘీభావంగా రెండవరోజు శ్రీయుతులు కె. వి. అప్పయ్య, ఆర్. సాంబశివరావు, డి. ఎం. భాస్కరరావు, టి. శ్రీనివాసరావు, మహ్మద్ అలాఉద్దీన్, అబ్దుల్ సత్తార్, వి. శ్రీనివాసరావులు నేటినుండి నిరాహారదీక్ష ప్రారంభించారు.

కేంద్ర యూనియన్ కార్యదర్శులు శ్రీయుతులు యం. వి. యస్. కపర్ది, వి. కృష్ణమూర్తిలు నిరాహార దీక్ష ప్రదేశాన్ని సందర్శించారు.

కొత్తగూడెంలో ఈ రోజున సంఘీభావంగా శ్రీయుతులు అబ్బులల్లా, కె. వెంకటేశ్వర్లు నిరశనవ్రతం ప్రారంభించారు.

నూజివీడులో శ్రీయుతులు షేఖ్‌మస్తాన్, షేక్‌బాజీ, ఎస్. ఎ. సత్తార్, ఆర్. మల్లికార్జునరావు, వి. ప్రభాకరరావులు నేటి నిరశన వ్రతంలో పాల్గొంటున్నారు.

తిరువూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ రామిశెట్టి కృష్ణయ్య, న్యాయవాది శ్రీ సుబారావు రాజమంత్రరావులు నిరాహార వ్రతంను దర్శించి సంఘీభావం ప్రకటించారు.

కృష్ణా జిల్లాలో ఉపాధ్యక్షులు శ్రీ వి. రామారావు ఒక ప్రకటనచేస్తూ ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం గావించిన కార్యకర్తలను అభినందించారు. నార్పొవేషన్ అధికారులు, ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యవైఖరి పట్ల కార్మికులలో పేరుకుని ఉన్న అసంతృప్తిని ఈ నిరాహారదీక్షలు ప్రతిఫలింపచేశాయనీ ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడ కుంటే ఆందోళన తీవ్రతరం గావింపబడుతుందనీ హెచ్చరించారు.

నిడదవోలులో

నిడదవోలులో ఎ. పి. ఎస్. ఆర్. టి. సి కార్మికులు 28 వ తేదీ నుండి నిరాహార దీక్ష ప్రారంభించారు.

నిరాహారదీక్షలో శ్రీయుతులు ఆర్. అప్పారావు, కె. ఆర్. వి. సుబ్బారావు, వి. ఎస్. నారాయణ బి. రెడ్డెయ్య, పి. సుంగాలు ఎ. సత్తియరాజు, ఎం. డి. యూనస్, బి. సంపత్‌రావు పాల్గొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఇందుపూరి సుబ్బరాజు, పట్టణ కమ్యూనిస్టు సమితి నాయకులు, ఆర్. టి. సి. కార్మికులను పరామర్శించారు.

కావ్వూరులో

కావ్వూరులో ఆర్.టి.సి. డిపోలో అనేక మంది నిరాహారదీక్షలు ప్రారంభించారు.

నిన్న దీక్ష ప్రారంభించిన వారిలో శ్రీయుతులు ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్. సన్యాసిరావు, బి. డి. రాజు యున్నారు. ఈరోజు శ్రీయుతులు కె. ఆర్. సుబ్బారావు, కె. వి. రాయుడు, ఎ. వెంకటేశ్వరరావు ప్రభృతులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

పల్లోండలో

నర్సాంధ్ర ఆర్. టి. సి. డిపోలో కూడా కార్మికులు నిరాహార దీక్షలు ప్రారంభించారు.

నిరాహార దీక్ష ప్రారంభించిన వారిలో శ్రీయుతులు కాంతయ్య, దళరది, అన్నదొరలాంగ్ వున్నారు. నిరాహార దీక్ష 28 వతేదీ నుంచి 30 వ తేదీ వరకూ కొనసాగుతుంది.

బందరులో

బందరులో శ్రీ షేకాదాన్, కె. చిన్నయ్యలు నిన్న నిరశనవ్రతం చేశారు.

గుడివాడలో నిన్న శ్రీ వెంకట్రాచయ్య, శ్రీ మధుసూదనరావు, శ్రీ మల్లికార్జునరావు, శ్రీ కోటేశ్వర్రావు, శ్రీ రాఘవరావు, శ్రీ భీమలు నిరశనవ్రతం ప్రారంభించారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం డిపోలో శ్రీయుతులు కె. పాపారావు, ఎం. లక్ష్మణరావు, కె. సాగరం జి. సత్యనారాయణ, ఎస్. సూర్యనారాయణ ప్రభృతులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

(మిగతా వార్తలు 2 వ పేజీలో)





జాతీయ ప్రజాతంత్ర విప్లవంలో వ్యవసాయ కార్మికుల పాత్ర

మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ సమావేశంలో శ్రీ ఎల్లమందా రెడ్డి ప్రసంగం

హైదరాబాదు, అక్టోబరు 29

"ఈనాడు భారతదేశంలో వామపక్ష ప్రజాతంత్రశక్తుల ప్రధాన లక్ష్యమైన జాతీయ ప్రజాస్వామ్య విప్లవలక్ష్య సాధనలో పారిశ్రామిక కార్మికవర్గానికి, భారతదేశంలోకెల్ల మిక్కిలి పెద్దవర్గమైన వ్యవసాయ కార్మికవర్గం అత్యవసర, అతి సన్నిహిత మిత్రవర్గం" అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి నిన్న సాయంత్రం యిక్కడ చెప్పారు.

మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యాన హైదరాబాదు పై. యం. సి. ఎ. లో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ ఎల్లమందారెడ్డి యీ విషయం చెప్పారు. విశ్వవిద్యాలయ కళాశాల ఎకనామిక్సు లెక్చరర్ శ్రీ వామనరావు యీ సభకు అధ్యక్షత వహించారు.

భారత సమాజంలోని మిక్కిలి పెద్ద వర్గమైన వ్యవసాయ కార్మికవర్గం పుట్టుపూర్వోత్తరాలను, దాని పెరుగుదలనుగురించి పట్టు వాసపు మేధావులు అధ్యయనం చెయ్యాలి. సమాజంలో పీడితులు, తాడితులు, దళితులైన, దాటవరకు నిరక్షరాస్యులైన యీ వర్గాన్ని సంఘటితులను చెయ్యటానికి మేధావులు యథాశక్తిని తోడ్పడాలి.

జాతీయ ప్రజాతంత్ర విప్లవంలో వ్యవసాయ కార్మికవర్గం వహించవలసిన ఉజ్వల పాత్రను గురించిన సైద్ధాంతిక విషయాలను వివరించిన సిమ్మట. శ్రీ ఎల్లమందారెడ్డి యుటీపల పండాలు రాష్ట్రానికి చేరిన సమోగా లో జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మిక సభలో ఆమోదించబడిన వ్యవసాయ కార్మికుల డిమాండ్ల(మేగ్నకార్టా)ను గురించి వివరించారు.

"వ్యవసాయకార్మికులు దేశంమొత్తంమీద సంఘటితులై, తమహక్కులు, హక్కులు, కోర్కెలూ ఉన్నాయి! వాటిని ప్రభుత్వం తీర్చకపోతే తామిక సహించబోయేది లేదని సమరశంఖారావం పూరించటం భారతదేశ చరిత్రలో యిదే ప్రథమ వర్యాయం" అని శ్రీ రెడ్డి చెప్పారు.

గుత్తపెట్టుబడిదారుల సహాయ, సహకారాలతో భూస్వామ్య వర్గాలు కష్టజీవుల జీవిత పరిస్థితులను మెరుగుపెర్చటానికి బద్ధశత్రువులుగా వ్యవహరిస్తున్నారు. వీరు తెచ్చిన వ్యవసాయ సంస్కరణ చట్టాలు పట్టి బూటకాలు. ఈ చట్టాల మేరకు వ్యవసాయ కార్మికులకు నెంటుభూమికూడా లభించలేదు. లభించలేదు," అని శ్రీరెడ్డి అన్నారు.

వివిధ రాష్ట్రప్రభుత్వాలు చేసిన కనీస వేతన చట్టాలను గురించి ప్రసంగిస్తూ, శ్రీ రెడ్డి ఆ చట్టాలలో పేర్కొనబడిన వేతనాలు క్రూమాలుగా వ్యవసాయ కార్మికులకు లభిస్తున్న వేతనాలకన్నా తక్కువగా ఉండటం గమనార్హమైన విడ్డూరమని విమర్శించారు. ఈ విషయం ప్రభుత్వం నియమించిన సంఘాల పరిశీలనలో తేలినదేనని శ్రీ రెడ్డి అన్నారు.

"నవంబరు 1 వ తేదీన వ్యవసాయ కార్మికులు ప్రభుత్వానికి తమ కోర్కెలతో పత్రాన్ని సమర్పించబోతున్నారు. ప్రభుత్వం నుండి సరైన జవాబు లభించకపోతే వ్యవసాయ కార్మికులు బంజరు భూములను అక్రమించుకోబోతున్నారు. గుత్తపెట్టుబడిదారులు-భూస్వాముల కూటమిని ఎన్ని కష్టనష్టాలకైనా ఓర్చి, ఎదుర్కొనబోతున్నారు." అని శ్రీరెడ్డి హెచ్చరించారు.

అంతకుముందు సభకు అధ్యక్షత వహించిన శ్రీ రామసుబ్బారావు ప్రసంగిస్తూ, భారతదేశ ఆర్థికసంబంధాన్ని తొలగించనంతవరకు సమగ్ర వ్యవసాయ సంస్కరణలు మాత్రమే అని చెప్పారు. వ్యవసాయ రంగ వ్యవస్థలో పెద్ద మార్పు సంభవిస్తేగాని వ్యవసాయంలోని సమస్యలు తొలగిపోవని కూడా ఆయన చెప్పారు.

సభకు ముందు సొసైటీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ సేన్ వక్తను, అధ్యక్షులను సభికులకు పరిచయం చేశారు.

పశ్చిమ జర్మనీతో పాకిస్తాన్ ఒప్పందం

ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ నిర్మాణంపై

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ఇస్లామాబాద్‌లో పెలి కమ్యూనికేషన్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలఫ్యాక్టరీ నిర్మాణం విషయమై పాకిస్తాన్-పశ్చిమ జర్మనీలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ కమ్యూనికేషన్ల మంత్రి అబ్దుల్ సాలిమ్ ఖాన్ ఈ విషయాన్ని నిన్న లాహూర్‌లో పత్రికలవారికి చెప్పారు. దాదాపు పెలిసిజన్ ఫ్యాక్టరీ, ఖుల్నాలో కేబుల్ ఫ్యాక్టరీల నిర్మాణానికై పరికరాలు పశ్చిమ జర్మనీ నుండి రావడం ప్రారంభమైందని కూడా ఆయన చెప్పారు.

పెలిఫోన్, కేబుల్ ఫ్యాక్టరీలలో పశ్చిమ జర్మనీలోని అధునాతన విధానాలను అధ్యయనం చేసేందుకు తాము వచ్చే నెల పశ్చిమ జర్మనీ వెళ్ళబోతున్నామని ఆయన చెప్పినట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

సౌదీఅరేబియాతో ఒప్పందం

పాకిస్తాన్ సౌదీ అరేబియాలమధ్య వైమానిక ఒప్పందం రియాద్‌లో జరిగింది. ఈ విషయాన్ని పాకిస్తాన్ రేడియో తెలిపింది. ఇలా రెండేళ్ళుగా తాత్కాలిక ఒప్పందంపై ఈ రెండు దేశాలమధ్య వైమానిక సర్వీసులు నడుస్తున్నాయి.

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

ఢిల్లీలో

న్యూఢిల్లీ, అక్టోబరు 29

స్టేట్‌బ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన వేతన పునఃపరిశీలన, ఎక్కువ పనిగంటల సమస్యలపై మేనేజిమెంటు చేస్తున్న డాప్యానికి నిరసనగా ఇక్కడి స్టేట్ బ్యాంకు ఉద్యోగులు మౌన ప్రదర్శన జరిపారు.

అఖిలభారత స్టేట్‌బ్యాంకు పర్యవేక్షణాధికారుల సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. లాల్ న్యాయికా విలేకర్లతో ప్రసంగిస్తూ పంజాబ్, హరియానా, హిమాచల ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్ బ్రాంచీలలో కూడా ఇదే తరహాలో ప్రదర్శనలు జరిగాయని పేర్కొన్నాడు.

తమ న్యాయసమ్మతమైన డిమాండ్లపట్ల మేనేజిమెంట్ మొండివైఖరి ప్రదర్శిస్తే, రోజుకు ఆరున్నర గంటల పని-నిబంధనల మేరకే పనిచేయడంలాంటి చర్యలు తీసుకొనక తప్పదని శ్రీ లాల్ స్పష్టీకరించారు.

దేశంలోని స్టేట్‌బ్యాంకు ఉద్యోగులందరూ నిరసన వ్యక్తపరుస్తూ నల్లబ్యాడ్జీలు ధరించారు.

భారత్-హంగరీ వాణిజ్య ఒప్పందపత్రిక

వియన్నా, అక్టోబరు 2

భారత్, హంగరీ దేశాలు 1969 సంవత్సర ద్వివార్షిక వాణిజ్య ఒప్పందపత్రికపై సంతకాలు చేసినట్టు హంగరీ వార్తాసంస్థ ప్రకటించింది.

కేంద్ర వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ సేన్, హంగరీ వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి బాలాసబాలి రెండు దేశాల మధ్యగల సంబంధ బాంధవ్యాలను గూర్చి చర్చించినట్లుగా ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

పచ్చే సంవత్సరాంతంలో, ఢిల్లీలో కూడా వాణిజ్య సంబంధాలపై చర్చలు జరుగుతాయని తెలుస్తోంది.

రోడ్ల నిర్మాణంలో పురోభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

బ్రిడ్జిలను, రోడ్లను నిర్మించటంలో ప్రభుత్వ, ప్రైవేటురంగాలలోవున్న వివిధ సంస్థలు అనుభవాలను సమీక్షించటం జరుగుతుందని కేంద్ర రవాణా షిప్పింగ్ శాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు తెలియజేశారు.

రోడ్ల అభివృద్ధికై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రు. 1087 కోట్లను ఖర్చుచేశాయి. దాదాపు 14 057 మైళ్ళ పొడవునగల జాతీయరహదారులపై రు. 245.6 కోట్లను ఖర్చుచేయటం జరిగిందని ఆయన అన్నారు.

1967 మార్చి నాటికి దేశంలోని రోడ్ల పొడవు 5,80-125 మైళ్ళకు చేరుకున్నదని, 1947 లో ఇది 2.41, 291 మైళ్ళ మాత్రమే వున్నదని శ్రీ రావు అన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో సాధించిన పురోగతి గర్వించ తగినదని ఆయన అన్నారు.

ఈ. బెంగాల్ వరద బాధితులకు తక్షణ సహాయం

బహిరంగ సంఘటన విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 29

ఉత్తర బెంగాల్ ప్రాంతంలోని వరద బాధితులకు కల్పించే సత్వర సహాయ కార్యక్రమాలపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తాము అవలంబిస్తున్న స్పష్టమైన పైథరని, సహాయం నిమిత్తం కేటాయించిన నిధులను తక్షణం ప్రకటించాలని పశ్చిమ బెంగాల్ బహిరంగసంఘటన విజ్ఞప్తి చేసింది.

వరదలకు గురైన ప్రాంతాలలో సహాయ పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాలను సత్వరమే అందజేయడానికి ప్రభుత్వం వెంటనే ప్రతిఫలాల సంఘాలను నియమించాలని బహిరంగసంఘటన కన్వీనర్ శ్రీ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అలా జరగనిపక్షంలో, కేంద్రంనుంచి తగిన సహాయం రాబట్టుకోవటానికి, బహిరంగ సంఘటన ప్రభుత్వం వరద ప్రాంతాలలో ప్రజలను సమీకరిస్తుందని శ్రీ సుధీర్ తెలియజేశారు.

భారతదేశానికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానం

కేంద్రమంత్రి ఫకరుద్దీన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 29

విదేశీ సాంకేతిక పరిజ్ఞానంకోసం అర్థించుకొనవలసిన అవసరం భారతదేశానికి యిక లేదని కేంద్ర పారిశ్రామిక వ్యవహారాల మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ తెలియజేశారు.

ఢిల్లీ, హరియానాలో చిన్న పారిశ్రామిక సంస్థ నిర్వాహకులు సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రతి సంవత్సరం సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడంవల్ల దేశానికి 30 కోట్లు ఖర్చవుతుందని శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు.

భారతదేశంలోని చిన్నచిన్న పరిశ్రమలకు ప్రభుత్వం సహాయం అందజేసి స్వదేశ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడానికి పాటుపడాలని ఆయన తెలియజేశారు.

సవరణ

నేటి విశాలాంధ్ర 4 వ పేజీ 5వ కాలంలో, చీరాల మార్కెటు వ్యాపారుల దోపిడీ అను శీర్షిక. వ్యాపారులపై దోపిడీ అని వదువుకోవాలి. పొరపాటుకుచింతిస్తున్నాము-వి.సం.

విజయవాడ ఆర్. టి. సి. కార్మికుల నిరాహారదీక్ష

మద్రాస్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

కలిగివున్న కాంగ్రెస్ ఈసారి తన బలాన్ని పుంజుకుంది.

గత 9 సంవత్సరాలుగా పురపాలక సంస్థ పాలనలో పూర్తి అధికారం గలిగివున్న డి ఎం కె ఈ సంవత్సరం ఐక్యసంఘటనలో భాగం మాత్రమే.

మొదటిసారిగా మద్రాసు పురపాలకసంస్థ ఎన్నికల రంగంలో దిగిన జనసంఘ్ పూర్తిగా నష్టపోయింది. ఒక్క సీటు కూడా లభించలేదు. ఎంతోమంది ఇండిపెండెంట్లు కూడా ఓడిపోయారు. క్రొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు సవరణ 1వ పదవీ స్వీకారంచేస్తారు.

చిన్న చిన్న ఘర్షణలు

ఎన్నికల ఫలితాలను ప్రకటించగానే పట్టణంలో పలుచోట్ల వివిధ రాజకీయ పక్షాల మధ్య చిన్న చిన్న ఘర్షణలు జరిగాయని వార్తలందాయి.

కత్తిపోట్లకు గురైన 5 మంది వ్యక్తులతోసహా 10 మంది వ్యక్తులను ఆస్పత్రులలో చేర్చారు.

మహిళా ప్రతినిధులు

ఎన్నికల తీరు

మద్రాసు, అక్టోబరు 29

మద్రాసు కార్పొరేషన్‌పరిధిలో తొలిసారి ఎన్నికైన కౌన్సిలర్లలో ఒక్క మహిళకూడా లేదు. మొత్తం 5 గురు స్త్రీలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇద్దరు కాంగ్రెస్, ఒకరు డి. యం. కె.. ఇద్దరు ఇండిపెండెంటుగాను పోటీ చేశారుగాని అందరూ ఓడిపోయారు.

అక్టోబర్ 30 నుండి

అధిక ధరల నిరోధక వారం

హైదరాబాద్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 29

అక్టోబరు 30 నుండి నవంబరు 6 వ తేదీ వరకు ధరల పెరుగుదల నివారణవారాన్ని జరుపాలని హైదరాబాద్ పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నిర్ణయించింది. ధరల నిరోధక వారం సందర్భంగా కార్మిక నివాస ప్రాంతాలలో ధరల నిరోధక మెమోరాండం పై సంతకాలను సేకరించాలని నిర్ణయించారు

అక్టోబరు 30 వ తేదీన చార్మినార్ చౌరస్తా వద్ద ధరల నిరోధక వారాన్ని ప్రారంభిస్తారు. తరువాత పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యకర్తలు సంతకాలను సేకరించేందుకు కార్మికవాడలకు వెళతారు. చార్మినార్ చౌరస్తాలో ఏర్పాటుచేసే సభలో ప్రముఖ కార్మికనాయకులు ప్రసంగిస్తారు. ఇప్పటి వరకు దాదాపు 75 శాతం మంది యూనియన్ సభ్యులు మెమోరాండంపై సంతకాలను చేశారు.

రిట్రెంచ్‌మెంట్, బస్సుఛార్జీల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు జరుపుతున్నపోరాటంపట్ల కౌన్సిల్ తన సంఘీభావాన్ని వ్యక్తంచేసింది. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్బంధకాండను విడిచిపెట్టి, ఉద్యోగుల కోర్కెలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిల్ డిమాండు చేసింది.

వీరోచిత వియత్నాం ప్రజల ప్రతినిధివర్గం హైదరాబాద్‌కు వస్తున్నందుకు కౌన్సిల్ తన సంతోషాన్ని ప్రకటించింది. అమెరికా పాశవిక దురాక్రమణను ఎదుర్కొంటున్న వియత్నాం ప్రజల ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పడం జంటనగరాల ప్రజలకు గర్వకారణమైనదని కౌన్సిల్ అభిప్రాయపడింది తీర్మానంలో పేర్కొన్నారు.

ఎదుత్నాం రాయబారులకు స్వాగతం చెప్పేందుకు తలూరుగ పుంజవలసిందిగా సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అన్ని యూనియన్లకు తెలియచేసింది.సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతి కాముకులు ఆహ్వాన సంఘంలో చేరవలసిందిగా కౌన్సిల్ కోరింది.

వియత్నాం సోదరులతో భుజం భుజం కలిపి, అమెరికా పాశవికులకు వ్యతిరేకంగా పోరాడేందుకు వాలంటీర్‌గా పాల్గొంటానని కోరారు.

సోయుజ్-3 లో బెరిగెవోయ్

నాల్గవరోజున భూమిచుట్టూ పరిభ్రమణ కొనసాగింపు

మాస్కో, అక్టోబరు 29

సోవియట్ రోదసీనావికుడు జార్జి బెరిగోవోయ్ అంతరిక్షంలో నేడు సోయుజ్-3 లో భూమి చుట్టూ పరిభ్రమణ కొనసాగిస్తున్నారు.

నాల్గవరోజున అంతరిక్షంలో భూమిచుట్టూ పరిభ్రమణ సాగిస్తున్న ఈ సోవియట్ అంతరిక్ష యాత్రికుడు సోయుజ్-3 సక్రమంగా పనిచేస్తున్నదనీ, తాను చలాసాగానే ఉన్నాననీ టూమికి వర్తమానం పంపినట్లు తెలుస్తున్నది.

ఈ అంతరిక్ష నౌక అంతరిక్షంలో ఎన్ని రోజులుండేదీ సోవియట్ శాస్త్రజ్ఞులు దీనిపై ఇంకా ఎట్టి వివరాలూ చేయజల్చింది ఇంకా ప్రకటించలేదు.

న్యాయమైన విధంగా సత్వపరిహారం చెల్లించవలసిందిగా పోవడంపాలు ప్రాజెక్టులోని గ్రామాల ప్రతినిధులు అధికారులను కోరారు.

రాష్ట్ర రాజధానిలో....

ఆర్.టి.సి ఉద్యోగుల నిరాహారదీక్ష

ముషీరాబాద్ శిబిరంపై పోలీసుల దౌష్ట్యం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 29

ముషీరాబాద్‌లోని ఎ.పి.ఎస్. ఆర్.టి.సి కార్యాలయ భవనం వద్ద ఏర్పాటు చేసిన నిరాహారదీక్ష శిబిరపు షామియానాను నిర్దాక్షిణ్యంగా పీకివేసిన పోలీసుల దౌర్జన్య చర్యలను ఖండిస్తూ ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.సి. రంగారావు ఒక ప్రకటనే చేశారు.

శాంతియుతంగా నిరాహారదీక్ష సాగుతున్న వారిపట్ల పోలీసులు ప్రదర్శించిన పైశాచిక తీవ్ర అసంతృప్తిని కలుగజేస్తోందనీ చెప్పగల్గిన విధానాలను అవలంబిస్తున్నారని శ్రీ రంగారావు పేర్కొన్నారు.

నిరాహారదీక్షాపరులు గత రాత్రి అంతా ఎముకలు కొరికే చలిలో కూర్చున్నారు.

కృష్ణా బ్రాంచి ఆర్. టి. సి యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ బి. రామారావు, యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. రాములు విజయవాడ, హైదరాబాద్‌లలో ఎ. పి. యస్. ఆర్. టి. సి. కార్యాలయాలవద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు. శ్రీ ఎ. రాములు హైదరాబాద్‌లోని చార్మినార్ డిపోవద్ద దీక్ష ప్రారంభించారు. కరీంనగర్ బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. ఆర్వాడం కరీంనగర్ డిపోవద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు.

సికింద్రాబాద్ డిపోలో

ఇక్కడ ఏర్పాటు చేసిన నిరాహారదీక్ష శిబిరంలో శ్రీయుతులు కే. బలరాం, పి. రాములు, ఆన్ సిమ్మన్, శ్రీ నివాస్, ఎ. ఆర్. జె. రావు ప్రభృతులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో

కూకట్‌పల్లి డిపోలో శ్రీయుతులు ఎం. యూసఫ్‌యుద్దీన్, రామానుజులు, నిమ్మిన్, వగైరాలు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. శ్రీ పి. ఎన్. అబ్రహాం నిరాహారదీక్షను ప్రారంభించారు.

హైదరాబాద్ జిల్లా బస్ డిపోలో

శ్రీయుతులు వి. శివయ్య, కె. కే. రావు, ఆర్. భాస్కరరావు, ఎస్. షబ్బీర్ అలీ, ఎస్. అనంతరావు, అనంతకుమార్ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

బరకత్‌పురా డిపోలో

శ్రీయుతులు కె. సత్యనారాయణ, నందమణి, అమీర్‌ఖాన్, ప్రభృతులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

హైదరాబాద్ ఆర్. టి. సి. డిపోకు ఎదురుగా నిర్మించిన శిబిరంలో నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.

నిరాహారదీక్షలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు గణపతిరావు, గులాం అహమ్మద్ ప్రభృతులు వున్నారు.

చార్మినార్‌లో డిపో ఎదురుగా నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. యూనియన్ కార్యదర్శి, పట్టణ బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎ. రాములు, శ్రీయుతులు సోఫిక్షిన్‌ఖాన్, డి.ఎస్.రాములు, ఎ.వీన్సెంట్, ఆర్.వెంకట్ నిరాహారదీక్ష చేస్తున్నారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర, సహాయ కార్యదర్శి శ్రీ జహందర్ అఫ్సార్, వైద్య ఉద్యోగుల సంఘ హైదరాబాద్ బ్రాంచి కార్యదర్శి పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ రామచందర్, యూనియన్ కార్యదర్శి శ్రీ వై.వి. రావు తోపాటు శ్రీ యాం జూ బెఫ్, కృష్ణా బ్రాంచి కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు ప్రభృతులు నిరాహారదీక్ష శిబిరాలను సందర్శించి, నిరాహారదీక్ష చేస్తున్నవారిని పలకరించారు.

నిరాహారదీక్ష శిబిరాలవద్ద సహాయ నిధిని నేరవేస్తున్నారు.

శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగం

ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడటానికి వివిధ ట్రేడ్‌యూనియన్ సంస్థలు సమైక్యం కావడానికి సమయం ఆసన్నమైందని ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ నిన్నటి సమ్మెంచి శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగించారు.

తొలుత శ్రీ గౌడ్, నిరాహారదీక్ష చేస్తున్న కార్మికులకు పూదండలు వేశారు.

"ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ జిందాబాద్" మొదలైన నినాదాలతో సభా ప్రదేశ మంతా మార్మోగింది.

రాజకీయ సభ్యత పాటించవలసిందిగా శ్రీ థామస్ విజ్ఞప్తి

అరెస్టు, అక్టోబర్ 28

రాజకీయ సభ్యత పాటించవలసిందిగా కేరళ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. వి. థామస్ నేడు రాష్ట్ర ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా రాజకీయ నిరర్థకం లేకపోవటంవలనే రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి వున్నదని తిరువాన్కూర్ వాణిజ్యమండలి 40 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు. పారిశ్రామిక విధానంపై పలువురి విమర్శలను ప్రస్తావిస్తూ పారిశ్రామిక విధానాలను క్రమంగా అమలు పరుస్తామని అన్నారు.

రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ చేసేందుకు అనేక ఆటంకాలు ఎదురౌతున్నాయి. అందువలన పారిశ్రామిక విధానాలను అమలు పరచడం కష్టం అవుతున్నదని శ్రీ థామస్ అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

భోపాల్, అక్టోబరు 28

మధ్యప్రదేశ్ కాంగ్రెసు పార్టీలో నిర్మాణ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా మధ్య జరిగిన బలాల పోటీలో శ్రీ మిశ్రా అభ్యర్థి శ్రీ మిశ్రాలాల్ గాంగ్‌వాల్ అత్యధిక మెజారిటీతో శ్రీ శుక్లా అభ్యర్థి శ్రీ నరసింగ్‌రావు దీక్షితుల ఓడించారు. గత రెండునెలలలో డి. పి. మిశ్రా, శుక్లాల మధ్య బలాల పోటీ జరగటం ఇది రెండవసారి.

మధ్య ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షునికై జరిగిన తాజాఎన్నికలో గాంగ్‌వాల్‌కు 153 ఓట్లు లభించగా, దీక్షితుకు 66 ఓట్లు మాత్రమే వచ్చాయి. ముక్కోణపు పోటీలో పాల్గొన్న మరొక అభ్యర్థి శ్రీ ఆర్. సి. భూదోలియకు ఒక్కఓటు మాత్రమే వచ్చింది. దబాయ్ ఈ ఒక్కఓటుకూడ ఆయన స్వంతది కావచ్చు!

ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యులు 320లో 220 మంది మాత్రమే వోటింగ్‌లో పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఈ ఎన్నిక జరుగుతుందనుకోవటం వలన మిగిలినవారు వోటింగ్‌లో పాల్గొనలేదు.

తప్పిపోయిన భండారి జాడ తెలిసిన వైనం

విశాఖపట్నం, అక్టోబరు 28

గత శనివారంనాడు అదృశ్యమైన రేర్ అడ్మిరల్ సి. యల్. భండారి, అమెరికా వైమానికదళ కెప్టన్‌ను 'వలాసా' వద్ద కనుగొన్నారు. వీరిద్దరిని హెలికాప్టర్‌ద్వారా యిక్కడకు తీసుకుని వచ్చారు.

వీరిద్దరు కలకత్తా నుండి ఇక్కడ శనివారం నాటికి రావలసి వుంది. తుపానుగాలులవలన వారు వచ్చనిస్తున్న విమానం భువనేశ్వర్‌కు తీసుకునిపోయాడు. అక్కడ నుండి వీరు విశాఖపట్నం బయలుదేరారు.

వీరిద్దరికొరకు నిన్న మూడుసార్లు హెలికాప్టర్ ద్వారా వెతికినప్పటికి దొరకలేదు. ఈ రోజు తిరిగి హెలికాప్టర్ ద్వారా వారి కొరకు వెతికి చలాసాపద్ద కనుగొన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలో తుపాను బీభత్సం

పలు ప్రాంతాలు జలమయం: రైళ్ళు రాకపోకలు బంద్

భువనేశ్వర్, అక్టోబరు 29

ఒరిస్సా ప్రాంతమంతా తుంటవృష్టిగా వర్షం కురియడంతో రాష్ట్రంలో అనేకప్రాంతాలలోని పంట పొలాలు, పల్లెలు జలమయమయ్యాయి.

తుపాను కారణంగా తీవ్రమైన పెనుగాలులు వీయడంవల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ఇళ్ళకప్పులు ఎగిరిపోయాయి. అనేకఇళ్ళు కూలిపోయాయి. ఫలితంగా గాయపడిన 16మంది వ్యక్తులను ఆసుపత్రిలో చేర్పించారు. ఒకవ్యక్తి మరణించాడు.

కటక్ జిల్లా జగత్సింగ్‌పూర్‌లోని అల్లాపడి పొంగి అనేక పల్లెపు ప్రాంతాలను ముంచివేసింది.

తీవ్ర పెనుగాలులు కారణంగా 12 రైల్వే స్టేషన్ల పైకప్పులు ఎగిరిపోయాయి. పూరీ-వాల్తేరు ప్రాంతాలమధ్య పూర్తిగా దెబ్బతిన్న రైల్వేలైను దాగు పడడంలో రైళ్ళ రాకపోకల పరిస్థితి మెరుగు పడింది. ఖుర్దా ప్రాంతాలలో రైల్వేలైను పూర్తిగా దెబ్బతినడంతో రైల్వేలైను యథాస్థితికి తీసుకొనడానికి కొద్దిరోజులు పట్టవచ్చని ఆగ్నేయ రైల్వే అధికారులు తెలియజేశారు.

ఒరిస్సా రాష్ట్ర రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ వి. కే. మోహంతి పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, తుపాను తీవ్రతకానికి సముద్ర తీర ప్రాంతంనుంచి 50 మైళ్ళ లోపువరకూ గల జిల్లాలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పరిస్థితి రేపు మాత్రం ఎటువంటి నష్టానికి గురవలేదని ఆయన తెలియజేశారు.

గంజాం జిల్లాలోని దక్షిణభాగాన్నది నీటి ప్రవాహ స్థాయికి చేయనుంది. పూరీపట్టణంలో 12 అంగుళాల వర్షం కురిసింది. ఒక్కపూరీ పట్టణంలోనే అనేక ఇళ్ళు కూలిపోయాయి గాయపడిన 17 మంది వ్యక్తులను ఆస్పత్రిలో చేర్పించారు.

తుపాను కారణంగా, ఒరిస్సా రాష్ట్ర రాజధానికి, తుపానుకు గురైనప్రాంతాలకు మధ్య టెలి - కమ్యూనికేషన్ సంబంధాలకు అవరోధం ఏర్పడింది.

ఇక్కడకు 40 మైళ్ళదూరంలో వున్న కలుపాఘాట్‌లో పరిస్థితి విషమంగావుంది. ఈ ప్రాంతంలో రైల్వేలైను పూర్తిగా దెబ్బతిన్నది. రైల్వే పట్టాలపైన అరడుగు అడుగు ప్రవహిస్తోంది.

విశాఖపట్టణం, భువనేశ్వర్, కలకత్తాలలోని పలుప్రాంతాలు నీట మునగడంవల్ల విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

హౌరా నుంచి మద్రాసుకు బయలుదేరిన మెయిల్‌సు మధ్య ప్రాంతంలో రైల్వేలైను దెబ్బ తినడంతో, జర్సుగూడా, సంబల్‌పూర్ వైపు మళ్ళించినట్లు ఆగ్నేయ రైల్వే అధికారులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

పూరీ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, వ్యాసిన్ జర్, పూరీ-వాల్తేర్‌ల మీదుగా ప్రయాణం చెయ్యవు.

హౌరానుంచి బయలుదేరిన మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఇంకా బర్హంపూర్‌లో నిల్చిపోయింది.

పశ్చిమ బెంగాల్‌లోని అనేక జిల్లాలలో కుండపోతగా వర్షం కురిసింది.

ఇప్పుడే అందిన వార్తలప్రకారం ఒరిస్సా ప్రాంతంలో పరిస్థితి కొంత మెరుగైనట్టుగా తెలుస్తోంది.

ఒరిస్సా ముఖ్య మంత్రి ప్రధాని సందేశం

పెనుతుపాన్ మూలంగా ఒరిస్సా రాష్ట్రపు ప్రాంతాలలో సంభవించిన కష్టనష్టాలకు తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒరిస్సా ముఖ్యమంత్రికి ఒక సందేశం పంపారు.

కేంద్రం నుంచి దెబ్బతిన్న ప్రాంతాలకు తగిన సహాయం అందగలదని ప్రధాని హామీ యిచ్చారు.

కటక్ జిల్లాలో ఇళ్ళుకూలి ఇద్దరు మృతి

తుపాన్ తీవ్రత్వం మూలంగా కటక్‌జిల్లాలోని జగత్సింగ్‌పూర్‌లో ఇళ్ళుకూలి మరియొక వ్యక్తి మరణించాడని, నే డిక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఇస్కాన్ మహాసభ

రాజమండ్రిలో నవంబరు 30న ప్రారంభం: ప్రతినిధులకు ప్రదేశ్ సంఘ సూచనలు

విజయవాడ, అక్టోబరు 28

ప్రదేశ్ ఇస్కాన్ కార్యవర్గం యీ నెల 27 వ తేదీన విజయవాడలో సమావేశమై, ప్రదేశ్ ఇస్కాన్ మహాసభను నవంబరు 30 డిశంబరు 1 వ తేదీలలో రాజమండ్రిలో జరుపుటకు నిర్ణయం తీసుకొన్నది.

మహాసభకు శ్రీమతి అచల అనఫాలీ, శ్రీయుతులు కృష్ణమీనన్, కె. పి. యన్. మీనన్, అర్జున అరోరా (పార్లమెంటు సభ్యులు) ప్రేమసాగర్‌గుప్తా, కె. ఆర్. గణేశన్ (పార్లమెంటు సభ్యుడు) భారతదేశంలో సోవియట్ రాయబారి పెగోవ్, సోవియట్ కాన్సులేట్ జనరల్ కవేరిన్ (మద్రాసు) మరికొంతమంది ప్రముఖ విద్యావేత్తలను, విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్స్‌ను, తమ చిత్రరంగంలో ప్రముఖులైన సోవియట్ మిత్రులు శ్రీ జగ్గయ్య (పార్లమెంటుసభ్యుడు) గుమ్మడి, ప్రముఖ రచయితలను, కళాకారులను మహాసభకు ఆహ్వానించాలని నిర్ణయించడం జరిగింది.

రాజమండ్రిలో ఆహ్వాన సంఘం ఏర్పడి మహాసభను జయప్రదం చేయడానికి చురుకుగా సన్నాహాలు చేస్తూవున్నది.

ఈ లోపుగా ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రతికాంత సర్వసభ్య సమావేశాలు జరిపి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయాలు చేశారు. మహాసభకు ప్రతి 15 మందికి ఒక ప్రతినిధిని ఎన్నుకొనాలి. ప్రతినిధి రుసుము రూ. 3 ఇతర ఖర్చులు ప్రతినిధులే భరించుకోవాలి. లాడ్జింగు సౌకర్యాలు ఆహ్వాన సంఘం ఏర్పాటు చేస్తుంది.

మైత్రీ వారోత్సవంతో పాటు నవంబరు 14 న పిల్లల వారోత్సవం జరపాలని నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రదేశ్ ఇస్కాన్, సోవియట్ ఆర్మీనియా మైత్రిని ఇంపులమధ్య మరుగుకొనవలసిన ముసాయిదా సాంస్కృతిక ఒడంబడికపై చర్చలు జరిగాయి. కొన్ని సవరణలతో ముసాయిదా ఒడంబడికకు తుదిరూపు మివ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండి ఆర్మీనియా వెళ్ళుచున్న ఇస్కాన్ ప్రతినిధి వర్గానికి ఒడంబడికపై సంతకాలు చేయడానికి అధికార మివ్వడమైనది.

వారోత్సవాలు జరపాలని శ్రీ రామకోటేశ్వరరావు విజ్ఞప్తి

నవంబరు 1-మ-తేదీ నుండి 7 వ తేదీ వరకు భారత-సోవియట్ మైత్రి వారోత్సవం జరపాలని ఇస్కాన్ కాలేజీకి ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘ రాష్ట్ర కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఒక ప్రకటనలో ఆయన యిలా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఇస్కాన్‌కాలేజీలు గత సంవత్సరం సోవియట్ విప్లవ వజ్రోత్సవాలు జయప్రదంగా జరిపాయి. మన 30 వ స్వాతంత్ర్య దినోత్సవం సోవియట్ యూనియన్‌లో బ్రహ్మాండముగా జరిగింది. గాంధీ శతజయంత్యుత్సవం జరగబోతూవున్నది.

రెండు దేశాల మధ్య సరవగాహన, సత్సంబంధాలు నానాటికి అభివృద్ధిచెంది, బలపడుతున్నాయి. ఈ మైత్రీ ఉద్యమానికి అత్యధిక భారతప్రజానీక అంతరంగములున్నాయి. అత్యధిక ప్రజల హర్షామోదాన్ని పొందింది ఈ ఉద్యమం. మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి భారత - సోవియట్ మైత్రి ఎంతేని అవసరం. దిన దిన ప్రవర్ధమాన మవుతున్న సోవియట్ మైత్రిని విచ్ఛిన్నం చేయడానికి ప్రగతి నిరోధక శక్తులు ఇంటా,బయటా సోవియట్ వ్యతిరేక ఉన్మాద ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. నవంబరు 1 వ తేదీనుండి 7 వ తేదీ వరకు మైత్రి వారోత్సవం జరిపి, ఆ సందర్భములో అభివృద్ధి నిరోధక శక్తుల, వ్యక్తుల నిజస్వరూపాన్ని బట్టబయలుచేసి, భారత - సోవియట్ మైత్రికి సుస్థిర ప్రజాపునాదివేయాలని, ఇస్కాన్ కాలేజీకి శ్రీ కె. రామకోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీ నుండి శ్రీ పండయ్య తొలగింపు

గుడివాడ, అక్టోబరు 29

గుడివాడ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలలో ఎటూ ఓటుచేయకుండా తటస్థంగా వుండాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. కమ్యూనిస్టుపార్టీ కౌన్సిలరయిన మోటూరి పండయ్యగారు తటస్థంగా వుండాలనే పార్టీ నిర్ణయాన్ని త్రోసిపుచ్చి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలలో పాల్గొనడంవల్ల శ్రీ పండయ్యని కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్నుండి తొలగించడమైనది.

పోరుమామిళ్ళ - రంపాడురోడ్డు పూర్తిగా నిర్మించాలి

రెడ్డికొట్టాల కమ్యూనిస్టుపార్టీ శాఖ తీర్మానం

ఐద్వేలు, అక్టోబరు 28

కడపజిల్లా బద్వేలు తాలూకా రెడ్డికొట్టాల గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం అక్టోబరు 21 వ తేదీన అనిమెల గురప్ప అధ్యక్షతన జరిగినది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. అబ్దుల్‌ఖాదర్, సహాయ కార్యదర్శి శ్రీ కల్లూరు తిరుపతిరెడ్డి హాజరైనారు.

తాలూకాలో ఎర్పడిన భయంకరమైన కరువునుగురించి, సహాయ కార్యక్రమాల కొరకు పార్టీ జరిపిన కృషిని జి. అబ్దుల్ ఖాదర్ సమీక్షించారు. దనికులు, నిరుపేదల మధ్య ప్రధానమైన పైరుధ్యాన్ని శ్రీ తిరుపతి రెడ్డి విశదీకరిస్తూ పార్టీ పటిష్టవంతంగా నిర్మించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈ క్రిందితీర్మానాలను ఆమోదించినారు.

వృథాగా సగిలేరు పాలవుతున్న నాగాయి వల్లెవాగు నీటిని మల్లకత్తువలోనికి మరల్చి తద్వారా రెడ్డి కొట్టాల పొలాలకు నీటిని అందించాలి.

పోరుమామిళ్ళ, రంపాడు రోడ్డును ఒక మైలు మాత్రమే మరమత్తు చేస్తున్నారు. అలాగాక రోడ్డును పూర్తిగా రంపాడు వరకూ మరమ్మత్తు గావించుటద్వారా కూలీలకు పనులు కల్పించాలి.

భయంకరమైన కరువు కు గురిఅయిన యీ ప్రాంతంలో యింతవరకూ చౌకడిపోలు ఏర్పాటుచేయలేదు. 14 గ్రామాలు కలిగిన మా కత్తెరగండ్ల వంపాయితీలో వెంటనే చౌకడిపోలను ఏర్పాటుచేయాలి.

ఢిల్లీ విద్యార్థినుల నిరశన విరమణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఢిల్లీ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు యిచ్చిన హామీ దృష్ట్యా ఇక్కడి మైత్రేయి స్త్రీల కళాశాల విద్యార్థినులు నాలుగురోజులుగా జరుపుతున్న నిరాహారదీక్ష విరమించుకున్నారు.

తనను కళాశాల నుండి తొలగించినందుకు విద్యార్థి యూనియన్ అధ్యక్షురాలు శ్రీమతి రజని శర్మ ఈ నిరశన వ్రతం పూనారు. ఆమెతోపాటు మరో నలుగురు ఈ నిరశనలో పాల్గొన్నారు.

నిరశన వ్రతానికి సంపూర్ణంగా నేడు ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు దాదాపు 3000 మంది సమ్మె చేశారు.

హర్యానాలో దక్షిణాది భాషల బోధనకు నిర్ణయం

చండీఘర్, అక్టోబరు 28

ఏదైనా ఒక దక్షిణ భారతీయ భాష, తమిళం లేదా తెలుగును, వచ్చే ఏప్రిల్ నుండి హర్యానా ప్రభుత్వం కొన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టనున్నది.

జాతీయ సమైక్యతాభావం పెంపొందించే నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి అన్నారు.

ఈ భాషా బోధనకు హర్యానా ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వబడుతుంది లేదా దక్షిణ రాష్ట్రాలనుండి ఉపాధ్యాయులను రప్పించుకుంటామని చెప్పారు.

ఇరాన్‌లో వరదలు: 30 మంది మృతి

టెహరాన్, అక్టోబరు 28

ఇరాన్‌లోని కాస్పియన్ సముద్రతీరంలో నిన్న సంభవించిన వరదల తీవ్రతలో కనీసం 30 మంది చనిపోయి వుంటారని విశ్వసింపబడుతున్నది.

భారీవర్షాలవల్ల అనేక గ్రామాలకు నష్టం వాటిల్లినట్లు, ప్రత్యేకించి రాంసర్ పట్టణంతో సహా అనేక ప్రాంతాలకు మిగతా దేశానికి కమ్యూనికేషన్ సంబంధాలు తెగిపోయినట్లు ఇక్కడికి వార్తలు అందుతున్నవి.

జర్మాలో భారీవర్షాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఉత్తరజర్మాలో ఇటీవలసంభవించిన భారీ వర్షాలమూలంగా వేలాదికుటుంబాలు నిర్వాసితులైనవని వి. వి. సి. ప్రకారంలో తెలిసింది.

30 గ్రామాలు వరదలకు గురైనట్లు ఆ రేడియో ప్రసారం చేసింది.

పోలీసు కాల్పుల్లో ముగ్గురిమృతి

రాంచీ, అక్టోబరు 28

ఇక్కడికి నూరు మైళ్ళ దూరంలోనున్న చైన్‌పూర్ పోలీసు స్టేషన్ పై గత రాత్రి దాడిచేసిన గిరిజన సమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు.

వారిని చెదర గొట్టేందుకు మొత్తం 28 రౌండ్లను పోలీసులు కాల్చారు.

రాంచీజిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో పెట్టబడింది. ముగ్గురిని కస్టడీలోకి తీసుకోవడం జరిగింది.

చైన్‌పూర్ అనుపత్రి డాక్టర్లను కొట్టారనే ఆరోపణపై నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని విడుదల చేయాల్సిందిగా వీరు డిమాండ్ చేస్తూ రాళ్ళవర్షం కురిపించారని పోలీసుల కథనం.

తొలుత హెచ్చరికగా పోలీసులు గాలిలోకి కాల్పులుజరిపారని, జనసమూహం పోలీసుస్టేషన్‌పై బడి ఒకవ్యక్తి నిప్పంటించారని, అపై జరిపిన కాల్పుల్లో పై ముగ్గురు చనిపోయారని తెలియవచ్చింది.

ఐక్య ఆందోళనకు పి. ఎస్. పి నిర్ణయం

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా

విజయవాడ, అక్టోబరు 28

భావసారూప్యత గల వామపక్ష పార్టీల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ పి. ఎస్. పి. తీవ్ర పోరాటం జరుపాలని నిర్ణయించింది.

ఈ నిర్ణయం నర్సిమ గోదావరిజిల్లా పాలకొల్లులో ఈ నెల 26, 27 తేదీలలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో జరిగింది.

పోరాట స్వరూపాన్ని రూపొందించి ఎస్.ఎస్.పి. కమ్యూనిస్టు నాయకులతో సంప్రదించాల్సిందిగా పార్టీ అధ్యక్ష, కార్యదర్శులను ఈ సమావేశం ఆదేశించింది.

ఉక్కు కర్మాగారం స్థల నిర్ణయం, గోదావరి బ్యారేజి నిర్మాణం, నదీజలాల వివాదం మున్నగు సమస్యలన్నీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

ఇంకా-ధరల పెరుగుదలను అరికట్టలేకపోవడం, ఆదనపు భూమిశిస్తు విధింపడం, నిరక్షరాస్యత పాలన సాగించే నిమిత్తం పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించేందుకు ప్రెస్‌బిల్లును ప్రవేశపెట్టడం తదితర ప్రభుత్వ ప్రజాస్వామ్యవ్యతిరేక విధానాలను విమర్శిస్తూ తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

కేంద్రఉద్యోగులపట్ల ప్రభుత్వం వహిస్తున్నశత్రుభావ పైధరినికూడా సమావేశం విమర్శించింది.

5000 మంది పార్టీ సభ్యులను చేర్చాలనీ, హైద్రాబాదు నుండి పార్టీ మాసపత్రికను ప్రచురించాలని నిర్ణయం జరిగింది.

తూర్పు గోదావరి జిల్లాలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని ఆ బాధ్యతలను శ్రీయుతులు ఇ. నారాయణమూర్తి, రామరాజులకు అప్పగించారు.

పోరుమామిళ్ళ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం కోరింది.

ఈ సమావేశానికి శ్రీ యతులు ప్రధాన కార్యదర్శి శ్రీరామచంద్రరావు, తమిళ కోటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, ఎం. వి. సూర్యనారాయణరాజు, పి. కె. కర్మ, బైశెట్టి కృష్ణమూర్తి, ఎం.పి. రమణ హాజరైనారు.

వేముల దీవి కరణం ఆగడాలు: రక్షణకై ప్రజల విజ్ఞప్తి

నర్సాపురం, అక్టోబరు 29

నర్సాపురం తాలూకా వేములదీవి గ్రామ కరణం ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నవి. మధ్యవర్తిత్వం పేరుతోనూ, ఇతరత్రా ప్రజలనుండి పైకాన్నిగుంజి స్వప్రయోజనం చేసుకోవడం పరిపాటయిపోయింది. ఇతని దుష్కృత్యాలనుగురించి విచారించితగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రభుత్వానికి మెమోరాండం పంపడం జరిగింది.

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా వేములదీవి గ్రామ కరణం చెన్నాప్రగడ సూర్యప్రకాశరావు ప్రజలపై జరిపే దుష్ట విధానాలు రోజు రోజుకి మితిమీరుతున్నాయి.

వేములదీవి సముద్రపు ఒడ్డు గ్రామము. బాగా వెనుకబడి వున్నది. ఈ వెనుకబాటు తనాన్ని ఆసరాగా తీసుకొని ఈకరణం తనపెత్తనాన్ని కొనసాగిస్తున్నాడు.

చిరకాలంనుండి సాగు చేసుకొంటున్న బంజరు సాగుదార్లకు పట్టాలకు సిఫారసు చేయకుండా విమ్రువడబ్బు ఎవరయితే వారికి పట్టాలు ఇవ్వడం, సాగుచేస్తున్నభూమి ఒకరిదైతే పట్టామరియొకరికిసిఫారసుచేయడం తన మాటను ధిక్కరించిన వారిని కేసులపాలు చేయడం, అమాయక ప్రజల్ని తన ఇంటికి రప్పించి చిత్రహింసలుచేసి ప్రాచుసరకి నోట్లు వ్రాయించుకోవడం, తగువులు తీర్చేపేరుతో ఉభయ పార్టీలను జరిమానాలుచేసిసొమ్ముతను తీసుకోవడం, మొదలైన దుష్కృత్యాలు చేస్తున్నారు.

ఒకనాడు ఏ విధమైన ఆస్తుపాస్తులు లేని ఈ కరణం ఈనాడు లక్షాధికారి అయినాడు.

గత ఆగస్టునెలలో జరిగిన ఒక దాడులో దంతం ఇటీవల బయటపడింది.

శ్రీ గొర్ల లచ్చన్న వరికు వ్వ నలిపి ధాన్యం దొంగిలించింది ఒక రైతే 'ఏమీ తెలియని'కొల్లు నర్సింహస్వామి అనే యువకుణ్ణి బందించి నానా చిత్రహింసలు పెట్టాడు. పట్టకార్లు పట్టించి దాడించాడు. రు. 300/-లు ప్రామిసరీ నోటు వ్రాయించుకొని విడిచిపెట్టాడు.

ఈ విషయం నర్సాపురం - తీపువరం, కమ్యూనిస్టు, వ్యవసాయ కార్మిక, మత్స్య, పారిశ్రామిక, నాయకులదృష్టికి వేములదీవిలో సమగ్రవిచారణ జరిపాడు.

అక్టోబరు 20 వ తేదీన వేములదీవి కరణాన్ని అన్యాయంగా వ్రాయించుకొన్న ప్రామిసరీనోటు ఇచ్చివేయమని అడిగాడు.

మొదట నోటు యివ్వడానికిగాని, తన తప్పిదాన్ని అంగీకరించడానికిగాని నిరాకరించి ఎదురు తిరిగాడు.

గ్రామ ప్రజల సమక్షంలో యావత్తు విషయాలు బయటపెట్టగా అప్పుడు రు. 800 లు ప్రామిసరీ నోటు తీసుకొనివచ్చి ఇచ్చి తన తప్పిదాన్ని మన్నించమని మొదలి కన్నీరు కార్చాడు. ఈ నోటు గ్రామ మునసబు దస్తూరితో వున్నది.

వేములదీవి కరణం దుష్ట విధానాలకు గురియైన ప్రజలు తమకు ఏపాపగాడలను ఎన్నో చెప్పారు. ఇవి అన్నీ సమగ్ర విచారణ జరిపి తగు చర్య తీసుకొని వేములదీవి ప్రజలకు కరణంగారినుండి రక్షణ కలిగించాలని ప్రభుత్వాధికారులను కోరుతూ రాయదారము, పిటిషన్‌లు పంపారు. (వి. వి.)

పొగాకు ఉత్పత్తిదారుల, వ్యాపారుల సమావేశం యీ నెల 29 న గుంటూరులో జరుగుతుంది.

విజయనగరంలో దొంగతనాలు

దోషులకు శిక్షలు విధింపు

విజయనగరం, అక్టోబరు 29

విజయనగరం ప్రాంతంలో ఈమధ్య జరిగిన దొంగతనాల సందర్భంగా దొంతపుందిని అరెస్టుచేసి రెండు బ్రాండ్‌న్యూ రేడియోలు, ఒక టేపు రికార్డరు, 2 చేతి గడియారాలు, గోడ గడియారాలు, ఇంగువలు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకుని, 5 గుడ్డ ఆపాయిలను అప్పజెప్పినారు. అందులో నార్లి సత్యదారాయణ తాడి బంగారయ్య గార్లకు 9 నెలల శిక్షను విధిస్తూ కోర్టువారు తీర్పు చెప్పినారు.

మరి కొంతమందివైన దర్యాప్తు జరుగుతున్నదని తెలుస్తూవున్నది.

గంజాయి స్వాధీనం

విజయలక్ష్మి లాడ్జిలో పోలీసులు దాడిచేసి కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ వెంకటస్వామి అనే ఆసామివద్ద నుండి 5 కేజీలు గంజాయిని, 4 వేలరూపాయల లెక్కింపు స్వాధీనం చేసుకున్నారు.

ఈ డబ్బును ప్రొద్దుటూరులో దొంగిలించినదని అక్కడ పోలీసులు దర్యాప్తు చేస్తూ వచ్చి తెలియచేసినారని ప్రస్తుతం ఈయన రిమాండులో వున్నారని అంటున్నారు.

విజయనగరం నగరం "టూరిస్టు హోటలో" కాకినాడకు చెందిన శ్రీ తుడలజాడ మహేశ్వరరావు అనే ఆసామి వద్ద 40 గ్రాంది సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈతనికి 4 వారాలు శిక్షను కోర్టువారు విధించినారు.

కేంద్ర నాయకులతో జయప్రకాశ్ చర్చలు

కాశ్మీరు సమస్యపై

న్యూఢిల్లీ, అక్టోబరు 29

కాశ్మీర్ సమస్యపై కేంద్ర ప్రభుత్వ నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపిన జయప్రకాశ్ నారాయణ్ గారు తిరిగి యిక్కడికి వచ్చారు.

తదితరులు అభివృద్ధిశాఖ కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీ మొహిత్రీలతో ఆయన చర్చలు నేడు కలుసుకున్నారు.

ఇండో - పాకిస్తాన్ సమస్యలకు సంబంధించి సమావేశానికి హాజరై కేంద్ర నాయకులతో చర్చలు జరిపేందుకై శ్రీ నారాయణ్ నవంబరు 3 న ఢిల్లీలో వుంటారు.

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా పరుచూరు తాలూకా సమితి అధ్యక్షులు శ్రీ నారాయణరావుగారు నవంబరు 1 వ తారీఖు పరుచూరులో జరుగుతుంది.

* * *

కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నవంబరు 1 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు కావలిలో జరుగుతుంది.



విజయవాడలోని కృష్ణాపుష్కరం ఎగ్జిబిషన్‌లో, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, (సికింద్రాబాద్) వారి ప్రదర్శనశాల రైతులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ఈ కంపెనీ తయారుచేసిన గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0, గ్రోమోర్ యూరియా 110-20-0 పైరులకు ఎలా దాడవేయకపోవడానికి ఇక్కడ వివరించబడుతున్నది.

రేడియో

గురువారం అక్టోబరు 31

శక 1890 కార్తీక 9

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: తరంగాలు - తెలుగు ప్రాంతపు భక్తిగేయం; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ పీనియర్లకు; 7.30 సంస్కృత పాఠము; 7.45 జవహర్ వాణి; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 ఈమని వెంకట సుబ్బారావు - వీణ; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 బాలవిహార్ - 'ఉక్కు మనిషి' - సర్దార్ పటేల్ - బుర్రకథ; 6.30 చిత్ర తరంగిణి; 7.00 తె. వా; 7.15 వంట నీమలు; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 రేడియోమ్యూస్ రీల్; 8.40 జాని నిర్మాత - సర్దార్ పటేల్ - ప్రసంగం; 9.00 అం. వా; 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 'రూత వాక్యం' - ధ్యానసంస్కృతనాటిక; 10.00 మానవస్వాతంత్ర్యాలు; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా; 6.45 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీతశిక్షణ; 7.30 సంస్కృతపాఠం; 7.45 వాద్యగోష్ఠి; 7.55 సూక్తిముక్తావళి; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 తె. పుష్ప; 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 గానసుధ; 1.30 అం. వా; 1.40 చిత్రగీతాలు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైద్రాబాద్ - తదనంతరం మాత్రమే); 6.35 మధ్య ప్రకటనలు; 6.30 బాలవిహార్; 7.00 తె. వా; 7.15 [illegible]; 7.30 [illegible]; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 వాద్య సంగీతం - వయోలిన్ ప్రయోగం; 9.00 అం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 అలాగ్రామం రామదండ్రన్; 10.30 అం. వా; 10.35 వాతావరణసూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

తిరువనంతపురం

363.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైద్రాబాద్ (బి)

233 మీ. (1000 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 కార్యక్రమ వివరణ. షేక్ దావూద్ తబ్లా; 2.10 ఉ. వా; 2.20 షేక్ దావూద్ - తబ్లా; 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 2.50 సుగం సంగీత్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 అప్నా వతన్; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 శాస్త్రీయ సంగీత్; 9.00 చిత్రపట్‌సే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమము. 10.00 శాస్త్రీయ సంగీత్; 10.30 జన గణ మన - సమాప్తి.

మద్రాసు - (బి)

241.3 మ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం. సుప్రభాతద్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి. జి. యస్. హనిఫా; 7.30 స్త్రీల కార్యక్రమం. వేలు ముదలియార్, ఆర్. కె. వెంకట్రామశాస్త్రి - వయొలిన్, సుబ్బరాయ ఎ. కన్నన్ - మృదంగం; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 నుండి 6.05 వరకు [సా॥ 5.30 నుండి 6.05 వరకు 60.98 మీటర్లపై గూడా]

సాయంత్రం: 6.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వెంబడి గళి; 6.30 మహిళా మండలి - శ్రీల కార్యక్రమం; 7.00 తె. వా; 7.15 అంశాలు; 7.30 చిత్రగానం; 8.00 నేరం ఎవ్. జయింక్షి; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 వాద్య సంగీతం - వయోలిన్ ప్రయోగం; 9.00 అం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 అలాగ్రామం రామదండ్రన్; 10.30 అం. వా; 10.35 వాతావరణసూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

యువజనసంఘ కార్యకర్తలపై కేసు

ఉపసంహరించుకోవాలని కల్వల చెర్వు యువజన సంఘం డిమాండ్

కల్వలచెర్వు, అక్టోబరు 29

సెప్టెంబర్ 13 వ తేదీన హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడైన శ్రీ సయ్యద్ పక్రుద్దీన్‌గారి నాయకత్వాన గరిదేపల్లి వర్తకవ్యాపారి అయిన పైడిమర్రి రంగయ్య ధాన్యంకొట్టు దోచారనే అనుమానంపై పైడిమర్రి రంగయ్య యిచ్చిన తప్పుడు రిపోర్టు ఆధారంగా వి రెడ్డిగూడెం చంద్రయ్యగూడెం యువజన సంఘ కార్యకర్తలను అరెస్టుచేసి కోర్టులో కేసు పెట్టడం జరిగినది.

గ్రామాలలో వున్న భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు తమకు ఎదురులేకుండా చేసుకుందామనే దురుద్దేశంతో చేసిన తప్పుడు రిపోర్టుల ఆధారంగా యువజనసంఘ కార్యకర్తలను అరెస్టులచే కోర్టులచుట్టూత్రిప్పడం అన్యాయమని యువజన సంఘ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తనెల 23 వ తేదీన జరిగిన హుజూర్‌నగర్ తాలూకా చంద్రయ్యగూడెం యువజన మహాసభ తీర్మానించినది.

సల్లగొండ జిల్లా, హుజూర్ నగర్ తాలూకా, చంద్రయ్యగూడెం గ్రామయువజన మహాసభ శ్రీ లెక్కుబూరి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభలో 40 మంది సభ్యులుగాను 35 మంది పాల్గొన్నారు.

ఈ మహాసభలో తాలూకా యువజన సంఘ కార్యదర్శి జి. యు. శ్రీ కె. మూరయ్యగార్ పాల్గొని యువజన సంఘ ఆశయాలను, తమ సంఘాలను తెలియజేశారు.

సంఘ నిర్మాణమును గురించి వివరించారు.

తదనంతరం యువజన సంఘ నిర్మాణము గురించి, పని విధానము గురించి చర్చలు జరిగినవి. చర్చలలో చాలామంది సభ్యులు పాల్గొన్నారు.

తదుపరి శ్రీ లెక్కుబూరి వెంకటరెడ్డి అధ్యక్షులుగాను, శ్రీ వి. నర్సిరెడ్డి కార్యదర్శిగాను, మరో ముగ్గురితో ఒక కమిటీ ఎన్నుకున్నారు.

బ్రాహ్మణ కోడూరులో యువజన సంఘం

తెనాలి, అక్టోబరు 28

తెనాలి తాలూకా బ్రాహ్మణ కోడూరు యువజన సాంస్కృతిక సంఘాన్ని ఇస్కాన్ జాతీయ సమితి సభ్యులు శ్రీ రామినేని భీమారావు ప్రారంభోత్సవం గావించారు. శ్రీ భీమారావు మాట్లాడుతూ గ్రామ యువజనులు యెంతో ఉత్సాహంతో యేర్పాటుచేసిన ఈ సంఘం అనివృద్ధి పొందగలదని రీడింగ్ రూముకు తాము విశాలాంధ్ర దినపత్రిక వ్రతిభ వారపత్రికలకు చందాచెల్లించడగలనని, ఇస్కాన్‌నుండి లిటరేచర్ పైత్రరికి పుస్తకములు వచ్చు ఏర్పాట్లు చేయగలనని అన్నారు.

గ్రామ యువజనులు ఈ కార్యక్రమాల పట్ల ఎంతో ఆసక్తి వహించుచున్నందులకు తమ సంతోషాన్ని తెలియజేశారు.

బీడీ కార్మికుల సమస్యలు

కనీస వేతనం నిర్ణయించాలి

విజయవాడ, అక్టోబరు 29

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ బీడీ కార్మికుల సంఘం డిమాండ్ చేసింది.

ఈ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 27 వ తేదీన విజయవాడలో జరిగింది. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం నిర్ణయించాలని, ఇ.యస్.ఐ. పథకం అమలుపరచాలని, ఆ పథకం కింద వైద్యసౌకర్యాలు కల్పించాలని, పనిముట్లు ఉచితంగా సరఫరా చేయాలని, పనిముట్లు పాడయితే కొత్తవి యివ్వాలని, పనిముట్ల కొరకు కార్మికులు చెల్లించిన డిపాజిట్ తిరిగి యివ్వాలని, పనిముట్ల కొరకు కార్మికులు చెల్లించిన డిపాజిట్ తిరిగి యివ్వాలని, పనిముట్ల కొరకు కార్మికులు చెల్లించిన డిపాజిట్ తిరిగి యివ్వాలని, పనిముట్ల కొరకు కార్మికులు చెల్లించి

విశాలాంధ్ర

1968, అక్టోబరు 30 బుధవారం

ఉప్పుటేరు బంజరుసాగుదార్ల పోరాటం

సైంధవపాత్ర వదలి ఐక్యఉద్యమంలో కలిసి రావాల్సిందిగా మార్క్సిస్టులకు విజ్ఞప్తి

భీమవరం తాలూకాలో ఉప్పుటేరుకు చెందిన 15 వేల ఎకరములు బంజరు భూమి ఎన్నో సంవత్సరములనుండి ఉంది. ప్రభుత్వ రికార్డులలో పారెస్టు భూములని పేర్కొనబడి వుంది. అక్కడక్కడా తుప్పలు తప్ప నిజంగా ఏమీ అడవిగాని. చెట్లుగానిలేవు. వీటిని "డిపారెస్టు" భూములుగా ప్రకటించి పేదలకు పట్టా లివ్వాలని 1950 సంవత్సరములో జిల్లా కమ్యూనిస్టు సమితి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘముల ఆధ్వర్యాన ఒక సబ్ కమిటీవేసి ఆ గ్రామాలకు వెళ్ళడం జరిగింది.

ఆ సబ్‌కమిటీలో అప్పుడు జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పోలిశెట్టి వేంకటేశ్వరులు. పేదలకు పట్టాలిచ్చుటకు మారుగా ప్రభుత్వం సి. ఐ. డి. కంపెనీ పేరుతో దళేటి జమీందార్లకు 2000 ఎకరములు, 4000 ఎకరములు రాజకీయ బాధితులకు కట్టబెట్టారు. 1500 ఎకరములు మాత్రము కోలనైజేషన్ స్కీము క్రింద పేదలకు లీజుకిచ్చారు. ఇవిగాకుండా ఇంకా 7500 ఎకరములు బంజరున్నది. మొత్తం 15000 ఎకరములు, నీటి సప్లయి సరిగా ఉంటే ఎకరము 20 బస్తాల చొప్పున రెండు పంటలు పండే సారవంతమైన భూమి. ఆహారధాన్యాదులు సరిపడినంతగా లేవని అమెరికానుండి పుచ్చు గోధుమలను దిగుమతికి ప్రభుత్వం కుతూహలము చూపిస్తోందిగాని, వీటిని సక్రమంగా పేదలకు పంచియిచ్చి ఆహార సమస్యను పరిష్కరించే తలంపు లేదు.

దీనిపై అసెంబ్లీలో శ్రీ వంకా సత్యనారాయణ ప్రత్యేకంగా కృషిచేయుట జరిగింది.

1957 లో రిజిష్టరు చేయించిన ఫిషర్ మన్సు ఫీల్డు రేబరు కో ఆపరేటివ్ సొసైటీకి ఒక్క ఎకరముకూడా యివ్వలేదు. వేగేళ్ళ పెదనుబ్బరాజు, వడలి సూర్యనారాయణలకు అప్పటి మంత్రి శ్రీ దేవుల కూర్మయ్య లీజుకు యిచ్చారు.

దీని ఆధారంతో జిల్లాలో అనేక వందల మంది కుటుంబాల వద్దనుండి లక్షలకొలది రూపాయలు వసూలు చేసుకొని గుటకాయ స్వాహా చేశారు. ఎన్నో కుటుంబాలు సర్వనాశన మయ్యాయి. వందలకొలది ఎకరాలను, వ్యక్తులకు యిచ్చుట వచ్చిన ఫలితం ఇది.

1710 ఎకరముల ఒకప్లాటును గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డివద్దకు, శ్రీనాగిడిసాంబమూర్తి, వంకా సత్యనారాయణగారలు వెళ్ళి పేదలకు పట్టాలివ్వాలనిదానిని "డిపారెస్టు" చేయాలని మెమొరాండము యిచ్చారు.

తర్వాత శ్రీ రామచంద్రారెడ్డి రెవిన్యూ మంత్రి వద్దకువెళ్ళి మెమొరాండము యివ్వగా 1710 ఎకరములు పారెస్టు భూమిని లీజుకు ఎలా యివ్వడము జరిగిందని విచారణకు పంపారు.

దానిని డిపారెస్టుచేసి పట్టాలిచ్చుటకు అభ్యంతరములేదని సివిల్స్ డిపార్టుమెంటు వ్రాసింది.

గత మూడు సంవత్సరములనుండి పేదలే ఆక్రమించి పంట పండిస్తున్నారు. భూస్వాములు తమ అనుయాయులచేత బెదిరించి వసూలు చేసి వాటిని కాజేయుటకు ప్రయత్నములు కొనసాగిస్తూనే యున్నారు.

4000 ఎకరాలను డిపారెస్టుచేసి పట్టాలివ్వాలనే ఆందోళన పర్యవసానంగా 4000 ఎకరములను డిపారెస్టుచేసి షిషర్స్ ఫీల్డుమెన్ కోఆపరేటివ్ సొసైటీకి 2000 ఎకరములు యివ్వవలసిందిగా ప్రభుత్వం ఆర్డరు ఉంది.

ఈ విషయము తెలిసిన భూస్వాములు కో-ఆపరేట్ పారములకు ప్రభుత్వం ప్రాధాన్యత యిస్తోందనితెలుసుకొని 14 ఫారములను రిజర్వుగా చేయించారు. 3 సొసైటీలు, 7 ఫారములు ఉన్నాయి. ఒక్కొక్క సొసైటీకి 250 ఎకరముల చొప్పున తమ అనుయాయులను చిన్ ప్రొమోర్సుగా ఈ 14 సొసైటీలను రిజర్వుగా చేయించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘము, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన 2000 ఎకరముల మందే గట్లు వేయించింది. తఃపారం ఏర్పడుటకు, దీనిపై భూస్వాములు సరికొత్త ఎత్తుగడల ద్వారా చుట్టుప్రక్కల గ్రామాలలోని వ్యవసాయ కార్మికులను రెచ్చగొట్టి ఆ భూములలోనికి తెచ్చి వ్యవసాయ కార్మికులలో తగాదాలు పెట్టుటకు కృషిచేస్తున్నారు. దానిపై జిల్లావ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వంకా సత్యనారాయణ జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ యాళ్ళబండి పోలిశెట్టి, భీమవరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెనుమత్స మణ్యం, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ నాగిడి సాంబమూర్తి, మాజీశాసనసభ్యులు శ్రీ పడాల శ్యామసుందర్రావు, నర్సాపురం తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ ఏనుకొండలుగారలు నాగిడి పాలెం, దొంగవుండి, తోకతిప్ప, కొత్త పూసలమూరు, బొందాడ లంక, మోడి, కలవపూడి కాలనీల్, కలవపూడి సీర్లిపాలెం లలో వ్యవసాయ కార్మికులకు బహిరంగ సభలు జరిపి ఐక్య ఉద్యమము ద్వారానే బంజర్లకు పట్టాలు సంపాదించుకొనగలమని భూస్వాముల ఎత్తులను బహిరంగపర్చడము జరిగింది.

సెప్టెంబరు 16 వ తేదీన మూడు ప్రాంతీయ బంజరు మహాసభ జరపగా 600 మంది ప్రతినిధులు పై గ్రామాలన్నింటి నుండి వచ్చి పాల్గొన్నారు.

1710 ఎకరములకు ఒక కార్యాచరణ సమితిని. 4000 ఎకరములకు మరొక కార్యాచరణ సమితిని ఏర్పర్చి మొత్తం వ్యవసాయ కార్మికులను ఐక్యపరచి, జిల్లా వ్యవసాయ కార్మికసంఘము కృషి చేస్తోంది. ఆ బంజరు భూములకు చెందిన గ్రామాల వ్యవసాయ కార్మికులందరినీ ఐక్యపరచి, భూస్వాముల ఎత్తుగడలను చిత్తు చేస్తూవుంటే మార్క్సిస్టు పార్టీ అని చెప్పకొనే శ్రీ వర్మ వచ్చి పేదలకు పట్టాలు వచ్చే కృషిలో పాల్గొనుటకు మారుగా భూస్వాముల ఎత్తులకు తోడ్పడే విధంగా ప్రవర్తించడముపట్ల వ్యవసాయ కార్మికులు అసహ్యించు కొంటున్నారు.

ఉప్పుటేరు బంజర్ల సమస్యను మొదలు చివర తెలియని ఈ మార్క్సిస్టు పార్టీ వారు ఏదో బంజరు మహాసభ జరిపారని దానికి 5000 మంది వచ్చారని, దానిలో ఎవరో రెండువ్వర్ల రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రజాశక్తిలో పెద్ద హెడ్డింగుతో ప్రకటన చేశారు. ఈ అవర్ మార్క్సిస్టుల సైంధవ పాత్రను ఉప్పుటేరు బంజర్ల సాగుదార్లకు తెలుసుగనిగా వారి పేరుపెడదనే ఇతరులునైనా మోసం చేయలేమనే భీమాతో ప్రజాశక్తి పేపరులో ఒకపేజీ నింపారు. బంజర్ల సాగుదార్లకు సైంధవులుగా గాకుండా ఐక్య ఉద్యమములో ఇంతకాలము నుండి పాల్గొనకపోయినా ఇక ముందయినా ఈ ఉద్యమములోనికి రావలసిందిగా అహ్వానిస్తున్నాము.

శ్రీ నాగిడి సాంబమూర్తి

అధ్యక్షులు:
ఉప్పుటేరు బంజరు సాగుదార్ల సంఘం

ఇస్కూలు

ఏనుకొండలో నీటి కరువు

ఆర్యా,

గుంటూరుజిల్లా ఏనుకొండ తాలూకా కేంద్రమైన మేజరు పంచాయతీగా సమితి హెడ్‌క్వార్టర్సుగా షుమారు 15000 జనాభా గలిగియున్నది.

గ్రామము మొత్తంమీద పంచాయతీ అధీనంలో 43 బావులుగలవు. ఈ బావుల మొత్తంలో రెండే రెండు మంచినీళ్ళ బావులుగలవు. గ్రామం మొత్తం ఈరెండు బావులపై ఆధారపడి ఉంటారు. ఈసంవత్సరం ఈ రెండు బావులు కూడా జులై నెలలో ఎండిపోయినవి. ఈ సంవత్సరము సెప్టెంబరు నెలలో కొద్దిగా వర్షాలు పడినా బావులలోకి నీరు రాలేదు. గుంటూరుజిల్లా కలెక్టరు స్వయముగా ప్రజలు పడుతున్న బాధలు చూచి గ్రామమునకు 6 మైళ్ళ దూరములో నున్న గుండ్లకమ్మ నుండి లారీల మీద నీరు తెప్పించి షుమారు రు. 60,000 ఖర్చుతో ప్రజలను ఆదుకున్నారు. లారీల మీద నీరు తెప్పించుట ఆపిన తర్వాతకూడా వర్షాలుసరిగాపడక ప్రజలుబాధలు తొలగలేదు.

ఆ తరువాత గ్రామమునకు కేంద్రముగా నున్న పుట్టాపత్తిని బావి వద్ద ఒక గొట్టపు బావి షుమారు రు. 6000 ఖర్చుతో వేయించడం జరిగింది.

ఈ పరిస్థితులలో ఏనుకొండ పంచాయితీ వారు గ్రామములో మరి నాలుగు గొట్టపు బావులు వివిధ ప్రదేశములలో వేయించుటకు షుమారు రు. 60,000 కాంట్రాక్టు చేయించవలసినదిగా జిల్లా అభివృద్ధి సంఘం వారికి సెప్టెంబరు 6 న తెలియజేసివున్నారు.

ప్రభుత్వం వెంటనే గ్రామములోని నీటి కరువును తాత్కాలికముగానైనా నివారించి ప్రజలను కాపాడాలి.

ఇట్లు,
వి. హనుమయ్య, ఏనుకొండ.

ఆటుల పరికరాలు లేని జంగారెడ్డిగూడెం పాఠశాల

ఆర్యా!

హైస్కూళ్ళు తెరచి దాదాపు 5 నెలలు కావస్తున్నది. సంవత్సరం సగంగడచిపోయింది. ఆటలాడుకునే కాలం అయిపోవచ్చింది. అయినా పశ్చిమగోదావరిజిల్లా జంగారెడ్డిగూడెం జిల్లాపరిషత్ పాఠశాలకు ఇంకా గేమ్సుపరికరాలులేవు. కొనేప్రయత్నం కూడా కన్పడదు. ఈవిషయంమొదటినుండి హెడ్మాష్టరు గారికిమనవిచేశాం. అయినా వారివిషయం ఇంతవరకూ పట్టించుకోలేదు. ప్రతి సంవత్సరం టోర్నమెంటులో విజయాలు సాధిస్తున్న ఈ పాఠశాల ఈసారి పాల్గొన్నా, పరికరాలు లేకపోవడంతో విద్యార్థుల్లో శ్రద్ధ తగ్గటంతోనూ ఫలితం అందరికీ తెలిసిందే? పరికరాలు లేకుండా ఖాళీ గ్రౌండులో తిరిగి, తిరిగి విద్యార్థులకు అటలపైనా, వ్యాయామంపైనా విసుగు కలుగుతున్నది.

ఇక రెండు నెలల తర్వాత పరీక్షల హడావుడి ప్రారంభం అవుతుంది. ఆటపాటలకు అవకాశమే చిక్కదు. విద్యార్థులు కట్టిన గేమ్సు ఫీజు దండుగ అనిపిస్తుంది. అందువల్ల వెంటనే పరికరాలైన కొని, రెండు నెలలైనా ఆడుకునే అవకాశం కల్పించమని లేని పక్షంలో కనీసం గేమ్సు ఫీజును తిరిగి ఇప్పించమని కోరుతున్నాను. ఇట్లు,

చెరుకూరి సుందరరావు,
11 వ తరగతి విద్యార్థి,
జంగారెడ్డిగూడెం.

విశాఖ జిల్లా రాజకీయ పాఠశాల

డిసెంబరు 5 నుండి ప్రారంభం

విశాఖ, అక్టోబరు 29

విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన డిసెంబరు 5 నుండి వారంరోజులు రాజకీయ పాఠశాల నర్సీపట్నంలో జరుపుటకు ఇటీవల సమావేశమైన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది,

నవంబరు 1 వ తేదీ తారీఖున జిల్లా వ్యవసాయ కార్మికుల ప్రదర్శనలను కూడా విజయవంతం చేయాలని సమావేశం నిశ్చయించింది.

అమెరికా డిమాండ్‌పై హానోయ్ విమర్శ

టోకియో, అక్టోబర్ 27

వియత్నాంలో శాంతిని నెలకొల్పేందుకు హానోయ్‌పై నిరవధికంగా బాంబుదాడులు జరుపుతున్న జాన్సన్‌ను ఉత్తర వియత్నాం విమర్శించింది.

హానోయ్ దినపత్రిక 'నాన్‌భాన్' లో ప్రకటించిన ఈ విమర్శను జపాన్ భాషలో హానోయ్ రేడియో నేడు ప్రసారం చేసింది.

ప్యారిస్‌లో 27 వ దఫా జరిగిన శాంతి సంభాషణలపై వ్యాఖ్యానిస్తూ "షరతులు లేకుండా బాంబు దాడులను విరమించేందుకు, అమెరికా ఇంకా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. షరతులులేకుండ బాంబుదాడులను విరమించాలనే ఉత్తర వియత్నాం డిమాండ్‌ను ప్రపంచ ప్రజలు బలపరుస్తున్నారని పేర్కొన్నది.

బాంబుదాడుల విరమణపై ఒప్పందం జరగటానికివియత్నాం ప్రతినిధి అడ్డు కొడుతున్నారని అమెరికా ప్రతినిధి చేసిన విమర్శను నాన్‌భాన్ విమర్శించింది.

ఆస్ట్రేలియాలో రైల్వేసమ్మె

సిడ్నీ, అక్టోబరు 28

నరిపోయినంతమేరకు వేతనాలను పెంచనందువలన నేడు ఆస్ట్రేలియాలో, 84 వేల మంది రైల్వేకార్మికులు సమ్మె జరపటంతో అనేక రైలు సర్వీసులు ఒంద అయ్యాయి.

సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో చాలకరకు పనికి అంతరాయం కలిగింది. సమ్మె గత అర్ధరాత్రి నుండి ప్రారంభ మయింది. 24 గంటల పాటు ఈ సమ్మె జరుగుతుంది.

రెండు వ్రయ్యలైన కెన్నెడీ స్మారకచిహ్నం

ప్రేలుడు కారణంగా

రన్నీమేడ్. (ఇంగ్లండ్) అక్టోబరు 27

దేన్స్‌నది ప్రక్కన రన్నీమేడ్ వద్దనున్న అమెరికా మాజీ అధ్యక్షుడు కీ॥ శే॥ కెన్నెడీ స్మారకచిహ్నం ప్రేలుడు కారణంగా పై నుండి క్రిందికి రెండు వ్రయ్యలైందని పోలీసు అధికారులు నేడు తెలియచేశారు.

ఈసంఘటన నిన్నటిరాత్రి ప్రొద్దుపోయిన తరువాత జరిగింది.

7 టన్నుల సల్లరాయితో నిర్మించిన యీ చిహ్నం రెండుగా పగిలిపోయింది.

టీచర్లను మధ్యలో రిటైర్‌చేయకూడదు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ చిక్కం నాగేశ్వరరావు ప్రకటన

అమలాపురం, అక్టోబరు 29

ఏ ఉపాధ్యాయుడైనా - విద్యాసంవత్సరం మధ్యలో రిటైరు కావాల్సివస్తే - అతని పని విధానం సంతృప్తిగా వున్నప్పుడు సంవత్సరం ఆఖరువరకు సర్వీసులో వుంచాలనే ఉత్తర్వును అమలుజరపాలని రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ నాయకుడు శ్రీ చిక్కం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉపాధ్యాయుడైనా సంవత్సరం మధ్యలో అనగా అక్టోబరు 11 వ తేదీ తరువాత రిటైరు కావలసి వచ్చినప్పుడు ఆ ఉపాధ్యాయుడు, తనఆరోగ్యం, పని విధానంగురించి సంతృప్తికరమైన ఆధారము చూపినచో, ఆ విద్యాసంవత్సరం ఆఖరు వరకు వారినికంటిన్యూ చేయాలని ఆదేశించి వున్నారు.

సంవత్సరం మధ్యలో విద్యార్థులకు బోధనా విషయములో కలుగు ఇబ్బంది నివారించుటకై ఈ ఉత్తర్వు జారీచేసినారు.

సదరు ఉత్తర్వులు యింతవరకు కూడ అమలులోనే ఉన్నవని విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వులద్వారా తెలియజేశారు.

గత సంవత్సరం ప్రభుత్వ విద్యాశాఖ మెమొరాండం నెం. 5601/- హెచ్1/67-1 7-11-67గల ఉత్తర్వుల ననుసరించి అట్టి ఉపాధ్యాయుల నందరినీ విద్యాసంవత్సరం ఆఖరు వరకు కంటెన్యూచేయాలని ఆదేశించారు.

కాని ఈ సంవత్సరం అనేక సమితులలో అక్టోబరు ఒకటవ తేదీ తరువాత రిటైరు కావలసిన అనేకమంది ఉపాధ్యాయులను రిటైరుచేసి, విద్యార్థుల చదువుకు విఘాతం కలిగించుచేగాక అనేక ఉపాధ్యాయ కుటుంబాలను అర్థికంగా యిబ్బందులకు గురిచేస్తున్నారు.

ఇంతవరకు సదరు జిఓ 2364 అమలులో ఉండగా, యీ విషయమై డి. పి. ఐ గారు స్పష్టమైన ఉత్తర్వులయిచ్చనిదే వందాయతీ సమితులు ప్రభువులు యీ ఉపాధ్యాయులను ఎట్లు రిటైరుచేయగల్గుతున్నారో అర్థం గావడం లేదు.

గౌ॥ శ్రీవిద్యాశాఖామాత్యులు ఈవిషయం పరిశీలించి సదరు జి. వో 2364 అమలులోనే ఉన్న విషయమును స్పష్టం చేస్తూ ఉత్తర్వులు యివ్వవలాలని, పదవీవిరమణ సందర్భంలోగల యీ కనీససౌకర్యంగురించి జనానానుభూతితో పరిశీలించాలని అర్థిస్తున్నాను.

ఈ విషయమై శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు విద్యామంత్రిగారి దృష్టికితెచ్చి వందలాది ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని యిందుమూలంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వికలాంగులకు పారిశ్రామిక శిక్షణా సంస్థలో 5 సీట్లు

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

బొంబాయి, అక్టోబరు 28

వికలాంగులైన విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఐదు సీట్లు శాశ్వతంగా కేటాయించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఒక వేళ వీరికి కేటాయించిన సీట్లకు సరిపడ వికలాంగ విద్యార్థులు లభ్యమవక, అసీట్లు ఖాళీగా వుంటే, ఇతర విద్యార్థులకు అవకాశం ఇవ్వబడుతుంది.

అడక్ అభివృద్ధికి రు. 7.25 కోట్లు

శ్రీ నగర్, అక్టోబరు 28

లడక్ ప్రాంత అభివృద్ధికొరకు 4 వ ప్రణాళికలో 7.25 కోట్ల రూపాయలను కేటాయించాలని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించింది.

రాష్ట్ర శాసనసభలో నేడు ప్రవేశపెట్టిన ముసాయిదా ప్రకారం లడక్ ప్రాంత అభివృద్ధికి కేటాయించిన మొత్తం మూడవ ప్రణాళికలో కేటాయించిన దానికన్న రెండు రెట్లు ఎక్కువ.

నాలుగవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రణాళిక నిధులలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి 22 శాతంను కేటాయిస్తారు. వ్యవసాయం, తదితర రంగాలకు రెండవ స్థానాన్నిచ్చారు. రవాణా, కమ్యూనికేషన్లకు 18 శాతంను కేటాయించారు. 11.2 శాతం పరిశ్రమలకు, 12.4 శాతం సోషల్ సర్వీసెస్‌కు కేటాయిస్తారు.

కేరళలో టీచర్ల నిరాశ

తిరువనంతపురం, అక్టోబరు 28

కేరళ రాష్ట్రంలోని సర్వీసులు రక్షణకై, పయ్యేటు సెకండరీస్కూళ్ళలో పనిచేస్తున్న 20 వేల మంది ఉపాధ్యాయులకు గాను 15 వేల మందికి ప్రాతినిధ్యం యివ్వాలని కోరుతూ, సెక్రటేరియట్‌ముందు ఉపాధ్యాయుల అసోసియేషన్ ద్రాంచి కార్యవర్గం నేడు నిరశన సత్యాగ్రహం చేసింది. ఈ కార్యవర్గంలో 15 మంది సభ్యులు వున్నారు.

చీరాల మార్కెట్టు వ్యాపారుల దోపిడి

నిరసిస్తూ బహిరంగసభలు

చీరాల, అక్టోబరు 29

చీరాలపట్టణంలోని ఆర్. టి.సి.కార్మికులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కోర్కెల దినోత్సవం సందర్భంలో అక్టోబరు 18 వ తేదీ సాయంత్రం పట్టణంలో అపూర్వమైన ప్రదర్శనం జరిగింది. ఆర్.టి.సి. కార్మికులు, హాస్టల్ పెబిపోర్ ఎస్టేంజి ఉద్యోగులు, రైల్వే, మున్సిపల్ కార్మికులు, ఐ. యల్. టి. డి. కార్మికులు చీరాల మార్కెట్టు వ్యాపారులు ఐక్యప్రదర్శనం చేశారు.

ప్రదర్శనం అనంతరం శ్రీ నల్లమోతు రాజగోపాలరావు (పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ లక్ష్యాలు) అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

సభలో ఆర్. టి. సి. కార్మికుల కోర్కెలను వివరించుతూ శ్రీ తోట రంగయ్య, సీతారామయ్యగారు మాట్లాడారు. వేటపాలెం పోస్టు మాస్టరు శ్రీ ఠాకర్ హాస్టేల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను గురించి వివరంగా మాట్లాడారు.

పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ నాయకులు శ్రీ పెడవల్లి శ్రీరాములు, శ్రీ వల్లపోలు సాంబయ్య, శ్రీ పేర్లి అంజయ్య, శ్రీ కోట రాములు, శ్రీ సయ్యద్ మస్తాన్, శ్రీ చిత్రా కోటేశ్వర్రావు సిద్ధాంతిగారలు సభలో ఉపన్యసించారు. వీరు ప్రసంగం చీరాల మార్కెట్టు వ్యాపారులమీద సాగుతున్న దోపిడీ, మున్సిపల్ పరిపాలనలోని లుప్తతను వివరించుతూ ఉపన్యసించారు.

మార్కెట్టు వ్యాపారుల న్యాయమైన కోర్కెలకు అందదండలు ప్రదర్శించుతూ సభలో తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

ఆర్. టి. సి. కార్మికుల కోర్కెలను బలపర్చుతూ మరో తీర్మానం సభలో ఆమోదింపబడింది. బహిరంగసభ చివర వరకు ప్రజలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. 25-10-68వ తేదీ సుందరయగు చున్న నిరాహారదీక్షను కరతాళ ధ్వనుల మధ్య ప్రజలు ఆమోదించారు.

మరో బహిరంగసభ

అక్టోబరు 28 వ తేదీ సాయంత్రం 6 గంటలకు చీరాల గోపాల్ పార్కులో (శ్రీ ప్రగడ కోటయ్య యం. యల్. ఎ. గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో (శ్రీ టి. విఠల్‌రావు. శ్రీ దేవుడరపు వెంకటేశ్వర్లు, శ్రీ అరికాటి పానకాలు, శ్రీ స్వళ్ళ రామకృష్ణయ్యగారలు పుపన్యసించారు.

ట్రాక్టరుక్రింద పడి బాలుని మృతి

మంత్రి పేరు చెప్పి కేసు మాఫీకై కుట్ర

నర్సాపురం, అక్టోబరు 28

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలో అక్టోబరు 10 వ తేదీన ఇసుక ఎగుమతిచేసిన ట్రాక్టరుక్రింద గాజావలుల చేలు అనేచాలుడు పడి వెంటనే మరణించాడు.

ట్రాక్టరు నెం. ఎ. పి. డబ్లు 4752-వి. 276. ట్రైలర్ నెం. ఎ. పి. డబ్లు. 4817. ఇక్కడకు 4 మైళ్ళ దూరంలోవున్న నరసాపురం వద్ద చిన్న వంతెన ప్రారంభోత్సవానికి మంత్రిగారు వస్తున్న సందర్భమున ఇసుక సప్లైచేయుటకు మేడపాడు పంచాయితీ సర్పంచ్ అడ్డాల వెంకటరత్నం కంట్రాక్టు తీసుకొన్నట్టు తెలుస్తున్నది.

ఇప్పటికి వారం రోజులనుండి నర్సాపురం తోటలలోను, రోడ్డు మార్జిన్‌లలోను దొంగచాటుగా త్రవ్వి ఇసుక తీసుకపోతున్నారు.

తమ తోటలో దొంగచాటుగా ఇసుక త్రవ్వుతూ వుండగా ఈ చనిపోయిన బాలుడు అవుచేయగానికి ప్రయత్నించాడు. దాని పై ట్రాక్టరు డ్రైవరు మంత్రిగారి సందర్భమున ఈ ఇసుక లీసుతెస్తున్నామని చెప్పి ఈ బాలుణ్ణి ట్రాక్టరు మడ్‌గార్డుపైకూర్చుండబెట్టి ఆ తోటలో నుండి ఇంటికి తీసుకవస్తుండగా కుదుపుపడక ట్రాక్టరు క్రిందపడి వెంటనే ఆబాలుడు అక్కడికక్కడే చనిపోయాడు, ఈ బాలుడు 8 వ తరగతి చదువుతున్నాడు.

ఈ సందర్భమున కేసు మాఫీకై అడ్డాల వెంకటరత్నం, రుస్తుం ఖాదా మునసబు వెంటపాటి రెడ్డిరాయుడు తదితర్లు తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇది మంత్రి వ్యవహారము ఏమీ లేకపోయినప్పటికి చనిపోయిన బాలుని పటం వీళ్ళుల్ని బెదిరిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు ట్రాక్ ఇన్‌స్పెక్టరు రాలేదు. ట్రాక్టరు రుస్తుంఖాదాలోనే వున్నది.

మద్రాసులో పంచదార ఫ్యాక్టరీ కార్మికసమ్మె

వచ్చే నెలలో

తిరుచురాపల్లి, అక్టోబరు 28

వచ్చే నవంబర్ 15 వ తేదీలోగా బైపాక్షిక మహాసభ జరపకపోతే, నవంబర్ 18 న లాంఛనప్రాయంగా అన్ని ప్రైవేటు, సహకార చక్కెర ఫ్యాక్టరీలలో సమ్మె చేయడం చినట్టు మద్రాసులోని వివిధ ప్రాంతాలలో నిన్న చక్కెర ఫ్యాక్టరీకార్మికులుప్రకటించారు.

ఈ మహాసభలో కార్మికుల ప్రాథమిక కోర్కెలను పరిశీలించవలసి వుంది.

రాష్ట్రంలోని అన్ని పంచదార ఫ్యాక్టరీల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ విషయాలపై అవసరమైన చర్యలు తీసుకొనడానికి శ్రీ ఆర్. ఉమానాథ్ ఎం. పి. మరి ఇద్దరు సభ్యులను అదేశించారు.

చెరకు వుత్పత్తిదార్లకు చెల్లిస్తున్న ధరలను తగ్గించాలని నిర్ణయించుకున్న ఫ్యాక్టరీల నిర్ణయాన్ని సభలో విమర్శించారు.

నిడదవోలులో నాటిక ప్రదర్శన

నిడదవోలు, అక్టోబర్ 28

నిడదవోలు రాఘవ కళానిలయంవారు యీనెల 24వ తేదీరాత్రి స్థానిక టౌను హాలు నందుశ్రీ కప్పగంతుల పల్లిభారునరావ్రాసిన "నూటపదహారు" నాటిక ప్రదర్శించారు.

స్టేట్ బ్యాంకు సూపర్‌వైజరీ సిబ్బంది నిరసన

కలకత్తా, అక్టోబరు 28

మేనేజిమెంటు, తమ డిమాండ్లను ఆమోదించనందుకు నిరసనగా ఇక్కడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్‌వైజరీ సిబ్బంది నేడు నల్లబ్యాడ్జీలు ధరించి పనులకు హాజరైనారు.

ఈ నల్లబ్యాడ్జీల ధారణ వచ్చే బుధవారం వరకు వుంటుంది.

వేతనాలను పునర్వ్యవస్థీకరించాలనీ, పని గంటలను పరిమితి నిర్ణయించాలనీ, గృహవసతి కల్పించాలని వారు కోరుతున్నారు.

ఈ విధమైన ప్రదర్శనలే బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో జరిగాయని ఈ అసోసియేషన్ ప్రతినిధి తెలిపారు.

కారెరాఘవులు మృతికి సంతాపం

పెనుమూలిశాఖ తీర్మానం

పెనుమూలి, అక్టోబరు 29

విశాలాంధ్రసర్క్యులేషన్ మేనేజర్ శ్రీకారెరాఘవులు అకాలమృతికి సంతాపం ప్రకటిస్తూ గుంటూరుజిల్లా పెనుమూలిగ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం తీర్మానించింది.

వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం చేర్పించాలని, డైస్మిసనెస్సు చట్టవ్యతిరేక ఆందోళనజరపాలని తీర్మానాలు చేశారు.

ఉప్పుటేరు బంజరుసాగుదార్ల పోరాటం

సైంధవపాత్ర వదలి ఐక్యఉద్యమంలో కలిసి రావాల్సిందిగా మార్క్సిస్టులకు విజ్ఞప్తి

మంత్రి వద్దకువెళ్ళి మెమొరాండము యివ్వగా 1710 ఎకరములు పారెస్టు భూమిని లీజుకు ఎలా యివ్వడము జరిగిందని విచారణకు పంపారు.

దానిని డిపారెస్టుచేసి పట్టాలిచ్చుటకు అభ్యంతరములేదని సివిల్స్ డిపార్టుమెంటు వ్రాసింది.

గత మూడు సంవత్సరములనుండి పేదలే ఆక్రమించి పంట పండిస్తున్నారు. భూస్వాములు తమ అనుయాయులచేత బెదిరించి వసూలు చేసి వాటిని కాజేయుటకు ప్రయత్నములు కొనసాగిస్తూనే యున్నారు.

4000 ఎకరాలను డిపారెస్టుచేసి పట్టాలివ్వాలనే ఆందోళన పర్యవసానంగా 4000 ఎకరములను డిపారెస్టుచేసి షిషర్స్ ఫీల్డుమెన్ కోఆపరేటివ్ సొసైటీకి 2000 ఎకరములు యివ్వవలసిందిగా ప్రభుత్వం ఆర్డరు ఉంది.

ఈ విషయము తెలిసిన భూస్వాములు కో-ఆపరేట్ పారములకు ప్రభుత్వం ప్రాధాన్యత యిస్తోందనితెలుసుకొని 14 ఫారములను రిజర్వుగా చేయించారు. 3 సొసైటీలు, 7 ఫారములు ఉన్నాయి. ఒక్కొక్క సొసైటీకి 250 ఎకరముల చొప్పున తమ అనుయాయులను చిన్ ప్రొమోర్సుగా ఈ 14 సొసైటీలను రిజర్వుగా చేయించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘము, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన 2000 ఎకరముల మందే గట్లు వేయించింది. తఃపారం ఏర్పడుటకు, దీనిపై భూస్వాములు సరికొత్త ఎత్తుగడల ద్వారా చుట్టుప్రక్కల గ్రామాలలోని వ్యవసాయ కార్మికులను రెచ్చగొట్టి ఆ భూములలోనికి తెచ్చి వ్యవసాయ కార్మికులలో తగాదాలు పెట్టుటకు కృషిచేస్తున్నారు. దానిపై జిల్లావ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వంకా సత్యనారాయణ జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ యాళ్ళబండి పోలిశెట్టి, భీమవరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెనుమత్స మణ్యం, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ నాగిడి సాంబమూర్తి, మాజీశాసనసభ్యులు శ్రీ పడాల శ్యామసుందర్రావు, నర్సాపురం తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ ఏనుకొండలుగారలు నాగిడిపాలెం, దొంగవుండి

ప్రభుత్వోద్యోగుల సమ్మెలపై నిషేధం

పార్లమెంటు సమావేశంలో బిల్లు తీసుకురావడానికి మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

అత్యవసర సర్వీసులలో ఉద్యోగుల సమ్మెలను నిషేధించే చట్టాన్ని రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశంలో తీసుకురావాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిశ్చయించింది.

సెప్టెంబరు 18 న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను నిషేధిస్తూ దారితీసిన అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సుస్థానే ఈచట్టాన్ని తీసుకురావాలని నిశ్చయించారు. కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల కమిటీ తొలత ఈ చట్టం విషయాన్ని పరిశీలించింది. తదుపరి నేటి సాయంత్రం మంత్రివర్గం దీనిని ఆమోదించింది.

ఈ బిల్లును తీసుకురావడంతోపాటు, ఉద్యోగుల ఇబ్బందులను పరిశీలించడానికి ఒక కన్సీలియేషన్ యంత్రాంగాన్ని ప్రత్యేకంగా ఏర్పరచేందుకు తరగులు తీసుకోవలసన్నట్లు భావించబడుతున్నది.

ప్రస్తుతం వున్న సరియైన సత్ఫలితాలనల యంత్రాంగం ఇందు నిమిత్తం సరిపోదని భావించబడింది.

ప్రభుత్వోద్యోగుల యూనియన్‌లలో పనులను ఉద్యోగస్థులకు సంబంధంలేని ఇతరులు స్వీకరించడాన్ని నిషేధించాలని కూడా ప్రభుత్వం అభిప్రాయపడింది. ఉద్యోగులను రాజకీయ పార్టీల నాయకులనుండి దూరం చేయడానికి ఇది దోహకరిగిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నదీ.

తన ఉద్యోగుల "సర్వీసు యూనియన్" లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అటువంటి యూనియన్ల ప్రధాన స్వభావం వాటి అధీనం లేకర్లు కూడా ఉద్యోగులకు చెందినవారే అయివుండటమే. అయితే రాజకీయ శక్తుల జోక్యాన్ని అనుమతించని పక్షంలో ఉద్యోగుల ఇబ్బందులను ఉభయపక్షాలకు సంతృప్తికరంగా పరిష్కరించవలసియున్నదని మంత్రివర్గం భావిస్తున్నది.

నెప్టెంబరు 19 సమ్మె సందర్భంగా జారీ చేసిన ఆర్డినెన్సును క్రమబద్ధం చేయడానికి రైల్వే చట్టాన్ని సవరించాలని కూడా మంత్రివర్గం నిశ్చయించింది.

నేటి సమావేశానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

సమ్మెలో చేరే రైల్వే డ్రైవర్లపై తగిన చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

రైళ్ళు తమ గమ్యానికి చేరకమునుపే సమ్మెలో చేరేటటువంటి డ్రైవర్లు, ఇతర రన్నింగ్ సిబ్బందిపై జైలుశిక్షతో సహా తీవ్రమైన పెనాల్టీలు విధించాలని కేంద్ర మంత్రి వర్గం నిశ్చయించింది.

ఈ నిర్ణయం మేరకు రైల్వేచట్టాన్ని సవరించాలని మంత్రివర్గం నేడు సూత్రప్రాయంగా అంగీకరించింది.

రాష్ట్రానికి చట్టబద్ధమైన పుగాకు బోర్డు

కేంద్రం పరిశీలన

హైదరాబాద్, అక్టోబరు 28

చట్టబద్ధమైన పుగాకు బోర్డును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం జరుగుతుందని, రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధి బోర్డుకు నేడు ఇక్కడ తెలియచేయబడింది.

జీడిపప్పు అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎగుమతుల బోర్డుకు తెలియచేయబడింది.

మార్కెటింగ్ అన్వేషణ

రాష్ట్రముఖ్యమంత్రి వెళ్లడి

హైదరాబాద్, అక్టోబరు 28

అగ్నేయాసియాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, పారిశ్రామిక పుట్టల మార్కెటింగ్ అన్వేషణకు మన రాష్ట్రంనుండి రెండు బృందాలు బయలుదేరనున్నాయి.

ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధి బోర్డు రెండవ సమావేశంలో వెల్లడించారు.

రాష్ట్ర ఎగుమతులను అభివృద్ధి పరచడంలో బోర్డు జరిపిన కృషిని ఆయన అభినందించారు.

పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్ష గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

కేంద్ర సివిల్ సర్వీసు (గ్రేడ్ నాలుగు) పరీక్షలకు దరఖాస్తులను తీసుకోడాన్ని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నవంబరు 18 వరకు పొడిగించింది.

రు. 351 వేల విలువగల ధాన్యం వశం

గతవారం నిఘాశాఖ దాడుల్లో

హైదరాబాద్, అక్టోబరు 28

గతవారంలో నిఘా శాఖ దాడులు జరిపి, రు. 351 వేల విలువగల 4150 క్వింటాళ్ళ ధాన్యం స్వాధీన పరచుకుంది.

ఈ విషయాన్ని పత్రికలకు విడుదలచేస్తూ రాష్ట్ర నిఘాశాఖ అధిపతి శ్రీ సురేంద్రరావు ఈ సందర్భంగా 45 మందిని అరెస్టు చేసామని అన్నారు.

హైదరాబాద్‌నగరం, గుంటూరు, నల్గొండ జిల్లాలలో లైసెన్సు లేకుండా ధాన్యం వ్యాపారం చేస్తున్న 4 గురిని అరెస్టుచేసి వారినుండి 642 క్వింటాళ్ళ ధాన్యాన్ని జప్తు చేసుకున్నామని ఆయన అన్నారు.

అనంతపురం, చిత్తూరు, నల్గొండ, నెల్లూరు, గుంటూరు, మెదక్ జిల్లాలలో దాడులు జరిపి 15 మందిని అక్రమ లెక్కలు చూపెట్టినందుకు అరెస్టుచేసి 1044 క్వింటాళ్ళ ధాన్యం వశపరచుకున్నామని ఆయన తమ ప్రకటనలో తెలిపారు.

ఇతర ప్రాంతాలకు ధాన్యాన్ని దాటవేసే ప్రయత్నంలో 24 మందిని నిజామాబాదు, కర్నూలు, అనంతపురం, ఆదిలాబాదు జిల్లాల్లో అరెస్టు చేశారు.

జీవనస్థితిని బ్లాకు మార్కెట్‌లో అమ్ముతున్న యిద్దరు వ్యక్తులను విజయవాడలో అరెస్టు చేశారు. వారినుండి రు. 8550 విలువగల 170 వనస్పతి డబ్బాలను స్వాధీన పరచుకున్నారు.

ఏలూరు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

ఏలూరు, అక్టోబరు 28

ఏలూరు పట్టణ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ మోతే కృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించేందుకుగాను కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ 31 మంది కౌన్సిలర్లు నేటి ఉదయం రిక్విజిషన్ నోటీసును జిల్లా కలెక్టరుకు అందజేశారు.

కౌన్సిల్‌లోని 38 మంది సభ్యులలో 31 మంది రిక్విజిషన్ నోటీసుపై సంతకం చేశారు.

నేటి సాయంత్రం జరుగవలసిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం రద్దు అయినట్లు తాత్కాలికంగా ప్రకటించడం జరిగింది. (వి. వి.)

ఫిబ్రవరిలో థాయిలాండ్ సార్వత్రిక ఎన్నికలు

బాంగ్‌కాక్, అక్టోబరు 28

థాయిలాండ్ సార్వత్రిక ఎన్నికలు వచ్చే ఫిబ్రవరి మాసంలో జరుగనున్నవని థాయ్ ప్రధాని థనోమ్ కిట్టికచోరన్ నేడు ప్రకటించారు. ఈ ఎన్నికలు 10 సంవత్సరాల తరువాత జరుగుతున్నవి.

ప్రస్తుత అధికారపార్టీ అయిన "యునైటెడ్ థాయి పీపుల్" ప్రతినిధుల సభకోసం అన్ని స్థానాలకు అభ్యర్థులను పోటీపెడుతుందని ఆయన చెప్పారు.

ఆంధ్రలో కాఫీ తోటలు

రు. 3 కోట్ల పథకం సూచన

హైదరాబాద్, అక్టోబరు 28

ఆంధ్రప్రదేశ్‌లోని ఏజన్సీ ప్రాంతాల్లోని 5 వేల ఎకరాల భూమిలో కాఫీ తోటలను పెంచేయకుగాను రు. 3 కోట్ల వ్యయంతో కూడిన పథకాన్ని భారత ప్రభుత్వ ఎగుమతి పెంపొందే విభాగ గౌరవ సలహాదారు శ్రీ హెచ్. శీతారామరెడ్డి నేడు సూచించారు.

రు. 3 కోట్లు పెట్టుబడి పెడితే రు. 60 లక్షలు లాభంవస్తుందని ఆయన ఎగుమతుల పెంపుదలబోర్డుకు చెప్పారు. రబ్బరు విషయంలో కేరళలో చేసినట్టుగా రు. 1 కోటి మూలధనంతో కాఫీ కార్పొరేషన్‌ను వెల కొల్పాలని సలహా యిచ్చారు. మిగతా ధనం భారత వ్యవసాయ కార్పొరేషన్ నుండి అప్పుతెచ్చుకో వచ్చునని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం నుండి రుణం తీసుకొనే దానికి బదులుగా, వ్యవసాయ కార్పొరేషన్‌నుండి రుణం పొందడం లాభకరమైనది. ఎకరానికి రు. 2 800 రుణాన్ని ఇవ్వడానికి సిద్ధంగా వుండన్నారు. పోషణలో ప్రతి ఎకరా సాగుకు వ్యయం రు. 1,500 వుంటుంది.

కాఫీ తోటల పెంపుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఆంధ్రా యూనివర్శిటీ ఉపాధ్యక్షుని రాజీనామా

విశ్వవిద్యాలయ ఆర్థికగడ్డుపరిస్థితిమూలంగా

విశాఖపట్నం, అక్టోబరు 28

విశ్వవిద్యాలయం ఎదుర్కొంటున్న ఆర్థిక గడ్డుపరిస్థితి, కొన్ని వర్గాల్లో క్రమశిక్షణా రాహిత్యం కారణంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె ఆర్. శ్రీనివాస అయ్యంగార్ తమ పదవికి రాజీనామా చేశారు.

తమ వ్యక్తిగత సమస్యలపై, అర్జున్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. సర్వేశ్వరరావుకూడా రాజీనామా చేశారు.

తమ రాజీనామాను రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించినట్లు శ్రీ అయ్యంగార్ నిన్న జరిగిన సిండికేట్ సమావేశంలో తెలిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్థిక పరిస్థితి మరీ దిగజారిపోయింది. ప్రభుత్వం కొదువు పేరుతో 10 శాతం మేరకు గ్రాంటును తగ్గించవలసివచ్చింది. రు. 72 లక్షలు విశ్వవిద్యాలయానికి వివిధ పద్దులక్రింద బాకీ పడివుంది.

గుంటూరులో ఏర్పాటు చేసిన పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుకు అయిన రు. 20 లక్షల ఖర్చులో ప్రభుత్వం కేవలం దాదాపు మూడు లక్షల రూపాయలు మాత్రమే యిచ్చింది.

విశ్వవిద్యాలయ పరిపాలనా నిర్వహణ ఒప్పుకుగాను నిర్వర్తించిన ప్రాముఖ్యతను గుర్తించి వారు కోరారు.

సహకారపరిచయలు ప్రారంభించని పక్షంలో లక్షలకొలది ఆదాయం చేజారిపోయేదనీ వారు చెప్పారు.

అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడితెచ్చి రాజస్థాన్‌నుదీనావస్థనుండితప్పించాలని వారు సూచించారు.

రాజస్థాన్ కెనాల్‌కు కేంద్రం అదనపు నిధులు కేటాయించాలనీ, ఈ విషయంపై వివరంగా ప్రధానికి మెమోరాండం యిస్తామనీ వారు తెలియజేశారు.

శ్రీ జోషి డిమాండ్

రాజస్థాన్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఎస్. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషి కేంద్రాన్ని కోరారు.

కరువు చట్టంక్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరంగా సహాయం అందించాలనీ, లేనిపక్షంలో అత్యుత్తమరకమైన పశుదాణా అందరించి పోషించాలనీ ఆయన అన్నాడు.

కరువు ప్రాంతాల్లో ప్రతి బదుమైళ్ళ పరిధిలో ఒక కేంద్రం ఏర్పాటుచేసి ఉచిత భోజన సౌకర్యాలు, పశువులకు నీరు, మేత అందించాలని అయన సూచించాడు.

వంద పైళ్ళ పశువులు కరువు ప్రాంతం నుండి నియత పదాలంటే కొన్ని సందర్భాల్లో 100 మైళ్ళ వరకు ప్రయాణం చేయవలసి వుందనీ, అందువలన దారిలోనే మేత, నీరు లభించకపోవడంవల్ల ఎన్నో పశువులు చనిపోతున్నాయని ఆయన అన్నారు.

క్షామబాధితులకు ప్రజల సహకారం

తమ వేతనాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకుంటూ రాజస్థాన్ గవర్నర్ విజ్ఞప్తి

జైపూర్, అక్టోబరు 28

రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో విపరీత కరువు, వర్షాభావాన్ని ఎదుర్కొంటున్న వారికి సహాయం చేసే నిమిత్తం ప్రజలు ముందుకు రావాలని నేడు ఇక్కడ రాష్ట్ర గవర్నరు శ్రీ హుకుంసింగ్ పత్రికల వారితో అన్నారు.

కనుపు పరిస్థితుల నుండి రాష్ట్రం లేదనుకే వరకు, తమ వేతనం నుండి నెలకు రు. 250 స్వచ్ఛందంగా తగ్గించుకుంటున్నట్టు ఆయన ప్రకటించారు.

ఇంత పెద్దఎత్తున సంభవించిన కరువు పరిస్థితులను కేవలం ప్రభుత్వమే దూరం చేయడం సాధ్యపడదని ఆయన అన్నారు.

నాలుగురోజులపాటు జోధ్‌పూర్, బార్మెర్, జైసల్మీర్, బికనీర్ తదితర వర్షాభావ ప్రాంతాల్లో పర్యటించి అయన గత రాత్రి ఇక్కడికి చేరుకున్నారు.

మేత కరువువల్ల ఎన్ని పశువులు చనిపోయాయో అంచనా వేయడం కష్టం.

తాను పర్యటించిన ప్రాంతాల్లో, పశుపరణాల గురించి ఈ అంచనాలు తెలియజేయబడ్డాయి. 50 శాతం పశువులు చనిపోయాయని రాజకీయ పార్టీలు, పోయిన తెలియజేశారని, 15 శాతం వరకు చనిపోయాయని అధికారుల అంచనాలు అని ఆయన తెలిపారు.

మేత కరువు నివారణకు, పశు వధనిషేధం మధ్యప్రదేశ్ అనుమతించింది. ఇదే విధంగా అన్ని రాష్ట్రాలు పశువధలను అనుమతించాలని కోరుతానని అని శ్రీ సింగ్ అన్నారు.

గుజరాత్ రాష్ట్రానికి దాని సమస్యలు దానికి వున్నా, 20000 పశువులకు మేత పొదుపుగా కల్పించవచ్చునని అయిన అన్నాడు.

పశువుల, మనుష్యుల వలసలు కొనసాగితే నష్టపోయే రక్షణ ఒక సమస్యగా మారుతుందని అయన అన్నాడు.

ప్రస్తుతానికి కరువు నివారణ పనులపై దాదాపు ఒక లక్షమందికి ఉపాధి కల్పించబడిందని గవర్నర్ తెలిపారు.

శ్రీ రాజేశ్వరరావు డిమాండ్

"రాజస్థాన్‌లోని బర్మేర్, జైసల్మీర్ జిల్లాలోని కరువు బాధితుల పరిస్థితులు చాలావిషాదకరంగావున్నవి. వెంటనే సహాయక చర్యల నిమిత్తం రు. 50 కోట్లు కేటాయించాలి" అని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వండ్రే రాజేశ్వరరావు నేడు ఇక్కడ అన్నారు.

రాజస్థాన్‌లో వర్షాభావ ప్రాంతాల్లో శ్రీయుతులు రాజేశ్వరరావు, రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి హెచ్. కె. బ్యాసులు నాలుగు రోజులపాటు పర్యటించి పరిస్థితిని అవగాహన చేసుకున్నారు

ఈ రాష్ట్రంలో కరువు నివారణకుగాను రు. 80 కోట్లు కేటాయించాలనీ, రక్షణకార్యాలు ఈ రాష్ట్రానికి గల ప్రాముఖ్యతను గుర్తించాలనీ వారు కోరారు.

సహకారపరిచయలు ప్రారంభించని పక్షంలో లక్షలకొలది ఆకలి చావులు సంభవిస్తాయనీ వారు హెచ్చరిక చేశారు.

అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడితెచ్చి రాజస్థాన్‌నుదీనావస్థనుండితప్పించాలని వారు సూచించారు.

రాజస్థాన్ కెనాల్‌కు కేంద్రం అదనపు నిధులు కేటాయించాలనీ, ఈ విషయంపై వివరంగా ప్రధానికి మెమోరాండం యిస్తామనీ వారు తెలియజేశారు.

100 మంది సాయుధ మిజోలు లొంగుబాటు

ఇంఫాల్, అక్టోబరు 28

100 మందికి పైగా మిజోలు తిరుగుబాటు దారులు ఆయుధాలతో సహా గతవారం మణిపూర్ పోలీసులకు లొంగిపోయారు.

ఈ దళం ఎగువ బర్మా గుండా చైనాలో ప్రవేశించేందుకు ప్రయత్నించి విఫలమై పోలీసులకు లొంగిపోయిందని తెలియవచ్చింది.

అజ్ఞాత నాగాలతో చర్చలు నిరర్థకం

కేంద్రప్రభుత్వ అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

అజ్ఞాత నాగాలు తమ చర్చలకు పూర్తిగా స్వస్తిపలికినంతవరకు తప్పుడు జరగడంవల్ల పలితాలు ఏమీ లభ్యం కావని కేంద్ర ప్రభుత్వర నాగా పౌరసమితికి చెంది న సభ్య కమిటీకి తెలియజేసింది.

గత ఆగస్టులో కొహిమాలో జరిగిన బాప్టిస్టు పదన్సు విరుమీందిన ఈ కమిటీకి ఈ విషయాన్ని విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ తెలిపారు.

జపాన్ మంత్రితో కొసిగిన్ చర్చలు

మాస్కో, అక్టోబరు 28

సోవియట్ పర్యటన నిమిత్తం వచ్చిన జపాన్ రవాణా మంత్రి యూసుషీరో నాకాసోన్ సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్‌లు అనేక అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు.

90 నిమిషాలపాటు జరిగిన ఈ సంభాషణలలో రెండు పక్షాలూ అన్ని కీలకమైన ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. విదేశాల్లో విషయమైన కూడా వారు చర్చించినట్లు తెలుస్తున్నది. వియత్నాంలో శాంతి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నదని కొసిగిన్ ఆశాభావాన్ని వ్యక్తపరిచినట్లు ఆ చర్చలో పాల్గొన్న జపాన్ అధికారులు భావిస్తున్నట్లు జపాన్ వర్గాలు తెలిపాయి.

త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగబోతున్నప్పుడ్యా వియత్నాంలో శాంతిపై జపాన్ ఇప్పుడు కృషిచేయవలసిన అవసరం ఉన్నదని కొసిగిన్ అన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. వియత్నాంపై అమెరికా బాంబు దాడుల్ని ఆపేసరంగా ఆపే విషయమై జపాన్ తన పూర్తి మద్దతును ఇస్తుందన్న ఆశాభావాన్ని కొసిగిన్ వ్యక్తపరిచారని ఆ వర్గాలు తెలిపాయి. వియత్నాం సమస్య ఇప్పుడు అతిముఖ్యమైన స్థితికి చేరుకున్నదనీ దీనికూడా ఆయన అన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

నవంబరు 6 న అన్నాదురై తిరిగి రాక

మద్రాసు, అక్టోబరు 28

నవంబరు 2 వ తేదీన బయలుదేరి 6 వ తేదీకి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై మద్రాసుకు తిరుగుచేరనున్నట్టు తెలిసింది. సమాచారం తెలుపుతున్నది.

కాన్సర్‌కు సంబంధించి వ్యాధిగ్రస్తుడైన అయనకు శస్త్రచికిత్స జరిగి అనంతరం ఆయన ఇప్పుడు దాగాలోచిస్తున్నారు. ఆయన నవంబరు 2 న న్యూయార్క్‌నుండి బయలుదేరుతారు. లండన్‌లో రెండురోజులుంటారు. అనంతరం మద్రాసుకు బయలుదేరుతారు.

సంగోలియాలో దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం ప్రతికిన హూనపుని సమాధిని కనుగొన్నారు.

ఉపాధ్యాయ మహాసభ ప్రారంభం

కొఠారికమిషన్ సిఫార్సులపై చర్చించేందుకు

నాగపూర్, అక్టోబరు 28

కొఠారికమిషన్ సిఫార్సులపై చర్చించేందుకు ఏర్పాటుచేయబడిన అఖిలభారత ఉపాధ్యాయుల మహాసభ నేడు ప్రారంభమైంది.

రెండు రోజులపాటుజరిగే ఈ మహాసభలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలనుండి 70 మంది ప్రతినిధులు వచ్చారు.

అఖిల భారత విద్యాసంస్థల అసోసియేషన్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈ మహాసభ జరుగుతుంది. మహాసభను నాగపూర్ యూనివర్శిటీ వైస్ - చాన్సలర్ శ్రీ వి. వి. కొట్టె ప్రారంభించారు.

ప్రాథమిక పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితులను అభివృద్ధిపరచవలసిన అవసరం ఎంతయినా వున్నదని ప్రారంభోపన్యాసంలో శ్రీ కొట్టె పేర్కొన్నారు. సెకండరీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపరిస్థితి కొంచెం మెరుగుగా వున్నప్పటికీ, ప్రాథమిక ఉపాధ్యాయుల పరిస్థితులు హీనంగా వున్నాయని అన్నారు.

ఉపాధ్యాయుల స్థాయిపై యూనివర్శిటీచేసిన సిఫార్సులపై, ఈ మహాసభ అనంతరం రెండురోజులపాటు ఒకగోష్ఠి ఏర్పాటు చేయబడుతుంది.

నవంబరు 1 ప్రదర్శన సన్నాహాలు

మెదక్, విశాఖ, అదిలాబాద్ జిల్లాలలో

హైదరాబాద్, అక్టోబరు 29

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 23 వ తేదీన జరిగింది. సమావేశంలో నవంబరు 1 వ తేదీన జరుగబోయే వ్యవసాయకార్మికుల ప్రదర్శనపై చర్చించారు.

నరంగారెడ్డి, సదాశివపేట్, మెదక్, జహీరాబాద్ తాలూకాలకు కేంద్రంలో ప్రదర్శనలు జరపాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రమైన నరంగారెడ్డిలో పెద్దయెత్తున ప్రదర్శన జరుపుటకు కృషి చేయాలని నిర్ణయించారు.

అదిలాబాద్ జిల్లా

అదిలాబాద్‌జిల్లా బోథ్ తాలూకా కార్యాలయంముందు నవంబరు 1వ తేదీన ప్రదర్శన జరపాలని తాలూకా కమిటీ సమావేశంలో నిర్ణయించారు. అదిలాబాద్‌జిల్లా కార్యాలయం ముందుకూడా ప్రదర్శన జరపాలని అదిలాబాద్ పట్టణ సమావేశంలో నిర్ణయించారు.

విశాఖజిల్లా సన్నాహాలు

ఈనెల 17 వ తేదీనుండి 19 వరకు జరిగిన విశాఖజిల్లా కార్యవర్గసమావేశం, విశాఖజిల్లాసమితిని ఈ క్రింది కార్యక్రమాన్ని రూపొందించింది. తాలూకా సమితిసభ్యులు ఈ క్రిందికార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

గ్రామాలలో కోర్కెల పత్రాన్ని ప్రచారం చెయ్యటంద్వారా సంతకాల సేకరణచేయాలి. అఖిలభారత వ్యవసాయ కార్మిక మహాసభ ప్రాముఖ్యతను, వ్యవసాయకార్మికుల ప్రధాన కోర్కెలను ప్రచారం చేయుటద్వారా గోడపత్రికలు నినాదాలు విరివిగా వ్రాయాలి. అనకాపల్లి తాలూకాలో అరోజున కార్యకర్తల సమావేశం జరిపి కోర్కెల పత్రాన్ని తహసీల్దారుకు సమర్పించాలి. శృంగవరపుకోట, ఎలమంచిలి, నర్సీపట్నం తాలూకాలలో కోర్కెల పత్రాన్ని తహసీల్దారుకు సమర్పించాలని విశాఖజిల్లా సమితి కార్యవర్గం కార్యక్రమాన్ని రూపొందించింది.

మొత్తం 3234 అమెరికా విమానాల కూల్చివేత

వియత్నాంలో

హాంగ్‌కాంగ్, అక్టోబరు 28

మనిషిలేని ఒక అమెరికా గూఢచారి విమానం నిన్న హైహాంగ్‌లో కూల్చివేయబడిందనీ దానితో నిన్నటికి వియత్నాంలో కూల్చివేయబడిన అమెరికా విమానాలసంఖ్య 3234 కు పెరిగిందనీ హానోయ్ - రేడియో తెలిపింది.

దక్షిణ వియత్నాంలో గత నాలుగురోజుల రోజు 180 మంది అమెరికా సైనికులు, 12 మంది ఉన్న కీలుబొమ్మ దళం గూడ వారిదళాన్ని వీత్కాంగ్‌లు పట్టించారని హానోయ్ తెలిపింది.

అమెరికా ప్రచారానికి ఖండన

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులను విరమించేందుకు అమెరికాపెట్టే షరతులను ఉత్తర వియత్నాం అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నదన్న వార్తను ఖండిస్తూ నేడు ఉత్తర వియత్నాం అధికారయుత రేడియో ప్రకటించింది.

అమెరికాపెట్టే షరతులను ఆమోదించేందుకు హానోయ్ సిద్ధంగా ఉందని అమెరికా గత కొద్దిరోజులుగా అబద్ధపు ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నది అని హానోయ్ రేడియో ప్రకటించింది.

హానోయ్ హెచ్చరిక

వియత్నాం యుద్ధాన్ని కొనసాగిస్తున్న నేరానికి అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి వుంటుందని హానోయ్ నేడు అమెరికాను హెచ్చరించింది.

వియత్నాంపై జేవరతగా బాంబుదాడులను అమెరికా విరమించకుండా పైపెచ్చు తిరిగి ఆరంభించు తరతులు విడిస్తున్నదని హానోయ్ విమర్శించింది.

చైనా విమర్శ

వియత్నాంపై దురాక్రమణను అమెరికా మలేషియా, సింగపూర్‌లను కూడా యుద్ధస్థావరాలుగా చేస్తున్నదని పెకింగ్ నేడు విమర్శించింది.

అమెరికా యుద్ధనౌకలను బాగుచేసుకునేందుకు మలేషియా సింగపూర్ నౌకా స్థావరాలు ఉపయోగిస్తున్నాయని పెకింగ్ పేర్కొన్నది.

మతవిద్వేషాలను రెచ్చగొట్టే పత్రికలపై చర్యలు ప్రారంభం

— కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలచే

న్యూఢిల్లీ, అక్టోబరు 28

మత విద్వేషాలను రెచ్చగొట్టుతున్నాయనే ఆరోపణతో వివిధ పత్రికలపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయరీత్యా చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి.

ఇట్టి చర్యలను తీసుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలు వున్నాయి.

ఈ పత్రికలు ఇంగ్లీషు, వుర్దూ, బెంగాలీ భాషలకు సంబంధించినవి.

మైనారిటీ, మెజారిటీ వర్గాలవారు ఎవరైనా సరే, వారిపై ఒకే విధమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్‌కో 'రహస్ మహమ్మదక్బర్,' 'ఇక్బుల్‌వక్త' అనే వుర్దూ పత్రికలపై," "యాంటీ కరప్షన్" అనే ఇంగ్లీషు పత్రికపై చర్యలు తీసుకుంటున్నారు.

మహారా ష్ట్రలో "యాంటీనేషనల్ మిస్సిస్సిప్పీ ఇండియా" అనే కరపత్రం తెచ్చిన నేతలపై, బెంగాల్‌లో ఇన్సాఫ్, మహాప్రుది, స్వనీతి, పైగామ్ అనే పత్రికలపై, ఢిల్లీలో మదర్ ఇండియా, ప్రభాత్, లోక్‌మైర్, పైసా చర్యలు తీసుకోబడుతున్నాయి.

అంతరంగిక సమస్యల సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 23

దేశ అంతరంగిక సమస్యలను కేంద్ర మంత్రిమండలి అంతరంగిక వ్యవహారాల కమిటీ నేడు సమీక్షించింది. ఇందులో కేరళ విషయం కూడా చర్చించబడింది.

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు సంబంధించిన సమస్యకు ఎప్పుడు సమయం తీసుకున్నది.

"తీవ్రవిషమ పరిస్థితులు" ఏర్పడితేనే తప్ప కేరళ విషయంలో జోక్యం చేసుకునే వుద్దేశం కేంద్రానికి లేదని తెలియచప్పింది.

కేరళకు కైరో బియ్యం

నాలుగు నౌకల్లో వస్తున్నట్లు వార్త

కైరో, అక్టోబరు 28

కేరళలోని ఆహారకొరతను ఎదుర్కొనేందుకుగాను, 30 వేలటన్నులబియ్యంతో నాలుగు తటిష్టనౌకలు కొచ్చిన్‌కు వస్తున్నవి.

10 వేల టన్నుల బియ్యంలో మరోనౌక బొంబాయికి ఒకలుదేరింది.

ఈ సంవత్సరం బర్మా అరబ్ రిపబ్లిక్ నుండి 60 వేల టన్నుల బియ్యం కొనుగోలు ఒప్పందంలోని 20 వేల టన్నుల బియ్యం దాదాపు ఇదివరకే చేరాయి.

సూయజ్ కాలువపై ఈజిప్టు-ఇజ్రాయిల్ సేనల బాణా కాల్పులకు ముందుగా ఈ నాలుగు నౌకలు బయలుదేరాయి.

తెనాలిలో 1280 ట్యూబెక్టమీ ఆపరేషన్లు

తెనాలి, అక్టోబరు 28

రెండు నెలల క్రితం ఇక్కడ ఏర్పాటు చేయబడిన ట్యూబెక్టమీ క్యాంపులో 1280 మందికి ఆపరేషన్లు జరిగాయి.

ఈ క్యాంపు ఈనెల 31 వ తేదీవరకు వుంటుంది.

విద్యార్థి ఘర్షణల్లో పలువురికి గాయాలు

వారణాసి, అక్టోబరు 28

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొక్టార్‌కు, రెండు విద్యార్థి వర్గాలమధ్య జరిగిన ఘర్షణల్లో కత్తిపోట్లు తగిలాయి.

విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ఈ ఘర్షణలో 12 మందికిపైగా విద్యార్థులు గాయపడ్డారు.

మనుషులు పశుమత్స్యాదులకు
అణుమాత్రం హానిలేదు
ధాన్యంలో కీటకాలకు
తక్షణమరణం తథ్యం!

టాటా ఫైసన్ వారిచే మీకు సమర్పింపబడినది

సుమిథియాన్

(దరిపంట నుండిచే దేశాలలో జపాను అగ్రగామి. అధిక దైర్ఘ్యం గల పంట రక్షణ కోసం సుమిథియాన్ విరివిగా వాడుచున్నారు.)

భారతదేశంలో టాటా ఫైసన్ వారు ఈ సుమిథియాన్‌ను సమర్పించుచున్నారు. ప్రధాన పారిశ్రామిక సముదాయానికి చెందిన జపాను వ్యాపారసంస్థ సుమితోమో వారి సహకారంతో టాటా ఫైసన్ వారు దీనిని సమర్పించుచున్నారు. క్రిమికీటక వినాశనానికి సుమిథియాన్ — దానికి అదే సాటి! పనుపులు, మత్స్యములు, పశువులకు మాత్రం దీనివలన ఏ విధమైన హాని కలుగదు. వైట్ బోరర్స్, జస్సిడ్స్, ఏఫిడ్స్, గొంగళి పురుగు — మొదలైన పరిపైన దుష్టపరిచే అన్ని క్రిములు వినాశనానికి సుమిథియాన్ రామబాణంల

వాయిదాలపై ట్రాన్సిస్టరు

నెలసరి రు10/-లు చెల్లించి ట్రాన్సిస్టరు పొందండి. జపాన్ మోడలు 2బాండ్లు ఆల్‌వరల్డు ట్రాన్సిస్టరు ధర రు. 265/-

CAPITAL TRADERS (VAV)
P. B. 1477 DELHI-6

ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరం తా. పెనుమెత్స గ్రామ కాపురస్థుడు వట్టాల రాజలింగం గారి కుమార్డు వృద్ధమూర్తి తెలియజేయునది—నేను పెనుమెత్స గ్రామ కాపురస్థుడు యార్లాగడ్డ మద్దిరామయ్యగారి కుమార్తె గోపాల్ రావుగారి తాలూకు దిగువ షెడ్యూలులో అతని స్వార్జితమైన 1వ అయిటం ఆస్తినిన్ని భాగలబ్ధమైన 2 వ అయిటం ఆస్తి నిన్ని రు 16000-00లకు క్రియం పొందుటకు ఖరారుచేసి కొనియున్నాను. గాన నదరు వెంకటగోపాల్‌రావుగారు ఎవరికైనను బాకీలు వున్నయెడల నదరు బాకీదార్లు ఈ రోజునుంచి 15 రోజులలోగా నాకు తెలియ పర్చనియెడల నదరు బాకీలు ఈ దిగువ ఆస్తిని ఎవ్విధముగానున్నూ లైందుచేయజాలవు—

ఆస్తి షెడ్యూలు

(1) కృష్ణా డి.పామర్రుసబ్.డి. పెనుమెత్స గ్రామంలోని రీసర్వే నె. 157లు లోని భూమికి హద్దులు తూర్పు దండమూడి ఈశ్వర ప్రసాదరావుగారి భూమి దక్షిణం డాయింట్ పంటబోదు వగైరా. పడమర.ఉత్తరం దండమూడి అంజయ్యగారి భూమి. ఈ హద్దుల మధ్య యు. 0—60 సెంట్ల శేరీపల్లంభూమి. (2) డిట్టో గ్రామంలోని రీసర్వే నె. 148/1లు లోని భూమికి హద్దులు తూర్పు. దక్షిణం చెరుపూరి వెంకటరత్నంగారి భూమి. పడమర, ఉత్తరం డాయంటు పంటబోదు ఈ హద్దుల మధ్య యు 1—0 ట్లు శేరీ పల్లం భూమి.

వట్టాల కృష్ణమూర్తి వ్రాలు, పెనుమెత్స.

కొణిజేడు గ్రామ పంచాయితీ

టెండరు

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా కొణిజేడు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ఈ దిగువ పనులు చేయుటకు ది 5-11-68 వ తేదీన సీలువేసిన టెండర్లు ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. అదే రోజు 11 గంటలకు సీలు టెండర్లు తెరిచి చూడబడును. మిగతా వివరములను ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును. డిపాజిట్ చేయని టెండర్లు నిరాకరింపబడును.

పని పేరు : 1) కొణిజేడు నుండి మర్లపాడు డొంకలో మాదిగపల్లినుండి 2½ ఫర్లాంగులు గ్రావెలు రోడ్డు తట్టా చేయుట.

డిపాజిట్ : రు. 240/-

ఎస్టిమేటు మొత్తం రు. 4800/-

(సం) కలేటి గురవయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. గ్రామ పంచాయితీ.
28-10-68.

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్ బొంబాయి-3.

LENIN'S WORK
OF CURRENT INTEREST

On Culture and Cultural Revolution

Contents

The Heritage we Renounce: Notes of a Publicist: The Three Sources and Three Component Parts of Marxism. Critical Remarks on the National Question: The National Pride of Great Russians. On Proletarian culture; on the significance of Militant Meterialism: Pages from a Diary, on Co-operation Better Power but Better and others.

PP 297 Rs. 1-60
Postage Extra

VISALAANDHRA PUBLISHING HOUSE
Eluru Road Centre :: VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar :: HYDERABAD.

ADMRK

191 పరుగులకు రెస్టు ఇండియా డిక్లేర్

బొంబాయి, అక్టోబరు 29

నేడిక్కడ జరిగిన ఆఖరి రోజు ఇరానీ ట్రోఫీ సోటీలో రెస్టు ఇండియా జట్టు 9 వికెట్లు నష్టానికి 191 పరుగులు చేసి డిక్లేరు చేసింది.

ఇరానీ ట్రోఫీని గెలుచుకోవాలంటే బొంబాయిజట్టు మిగిలివున్న 280 నిమిషాలలో 309 పరుగులు చేయవలసి వున్నది.

బొంబాయిజట్టు తన రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి లంచ్ సమయానికి 48 పరుగులకే 3 వికెట్లను నష్టపోయింది.

రెస్టు ఇండియాజట్టు నిన్నటి 148 పరుగులతో నేడు తిరిగి బ్యాటింగ్ ప్రారంభించి మొదట్లోనే 15 పరుగులకు వెంకటరాఘవన్ వికెట్టును నష్టపోయింది. తరువాత 162 పరుగుల వరకు రెస్టు ఇండియా జట్టు మరొక వికెట్టు నష్టపోకుండా ఆడగలిగింది.

తరువాత లంచ్‌ముందుకు మరొక వికెట్టునష్టపోయి డిక్లేర్‌చేసింది.

పంజాబ్ జట్టు విజయం

వారణాసి, అక్టోబరు 29

నేడిక్కడ ప్రారంభమయిన ఉత్తరమండల జూనియర్ ఫుట్‌బాల్ పోటీలో పంజాబ్ జట్టు 2-1 గోల్సులో హర్యానాను ఓడించింది.

ఆట మొదటి భాగంలో రెండు జట్లు గోలు చేయలేక పోయాయి. ఆట రెండవ భాగంలో హర్యానా మొదట గోలును చేసింది. తరువాత పంజాబ్ మరొక గోలుచేసి రెండు జట్ల వ్యత్యాసాన్ని సమం చేసింది. తరువాత మరికొన్ని నిమిషాలకు మరొక గోలుచేసి పంజాబ్ విజయాన్ని సాధించింది.

తెనాలిలో కో-కో పోటీలు

తెనాలి, అక్టోబరు 28

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురుషుల, స్త్రీల దాబుర కో-కో చాంపియన్ షిప్ పోటీలు తెనాలిలో నవంబర్ 14 నుండి 17 వరకు జరుగుతాయి.

డిసెంబర్‌లో నాగపూర్‌లో జరిగే జాతీయ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే జట్టును ఈ పోటీలలో పాల్గొన్నవారి నుండి ఎన్నుకుంటారు.

రోడ్నీ చేసెంచరీ

పెర్తు, (ఆస్ట్రేలియా) అక్టోబరు 28

పశ్చిమ ఆస్ట్రేలియా క్రికెట్ క్రీడాకారుడు రోడ్నీ యార్‌ష్ నేడు వెస్టు ఇండీస్ జట్టుపై జరిగిన మొదటి సోటీలో 104 పరుగులు సాధించాడు.

యార్‌ష్ మొదటిసారిగా పశ్చిమ ఆస్ట్రేలియా జట్టులో ఆడుతున్నాడు. యార్‌ష్ తన 100 పరుగులను 142 నిమిషాలలో చేశాడు.

యార్‌ష్ అద్వితీయంగా బ్యాట్‌చేసినప్పటికి పశ్చిమ ఆస్ట్రేలియా జట్టు 288 పరుగులకే అవుటు అవటంవలన వెస్టుఇండీస్ చేతిలో తప్పక ఓటమి పొందవలసి వుంటుంది.

వెస్టు ఇండీస్ కెప్టెన్ సోబర్స్ 55 పరుగులకే 4 వికెట్లను పడగొట్టాడు. హాల్ 44 పరుగులకు 3 వికెట్లను. గ్రీవిక్ 46 పరుగులకు 3 వికెట్లను పడగొట్టాడు.

వెస్టు ఇండీస్ జట్టు. ఆస్ట్రేలియా ఆలౌట్ అయిన తరువాత రెండవ ఇన్నింగ్సును ప్రారంభించి ఆట ముగిసేసరికి ఒక్క వికెట్టు కూడ నష్టపోకుండా 12 పరుగులు సాధించింది.

గవర్నర్లకు హెచ్చు అధికారాలు

రాష్ట్ర పరిపాలనపై, పరిపాలనా సంస్కరణల అధ్యయన బృందం సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ముఖ్యమంత్రి సలహా అక్కడ లేకపోయినాసరే అవసరమైతే ముఖ్యమంత్రి సలహాకు భిన్నంగానూ కూడా 40 శాతం సభ్యులు కోరితే శాసనసభ సమావేశాన్ని ఏర్పాటుచేసే అధికారం గవర్నరుకు యివ్వాలని పరిపాలనా సంస్కరణల సంఘం నియమించిన అధ్యయన బృందం సిఫార్సుచేసింది.

స్పీకర్‌గాని, శాసనసభ అధికారులలో మరెవరి చర్యలవల్లగాని రాజ్యాంగ తదితర పరిపాలనా ప్రతిష్టంభనలు ఏర్పడ్డప్పుడు ఆ పరిస్థితితో వ్యవహరించేందుకు రాజ్యాంగంలో 194 వ ఆర్టికల్ క్రింద తట్టరూపేణా గవర్నర్‌కు తగు అధికారమివ్వాలని ఈ బృందం సిఫార్సు చేసింది.

రాష్ట్రంలో శాసనసభ్యుల మొత్తం సంఖ్యలో అరవశాతం మందికంటే హెచ్చు మంది మంత్రులుండరాదని పరిమితి విధించాలని రాష్ట్ర స్థాయి పరిపాలన విషయమై పరిశీలనా సంస్కరణల సంఘం నియమించిన బృందం సిఫార్సు చేసింది.

గవర్నరు రాష్ట్రపాలనలో తన పాత్రను మరింత సమర్థవంతంగాను,పటిష్టవంతంగాను నిష్పాక్షికంగాను నిర్వహించాలని ఈ ఉప సంఘం సిఫార్సుచేసింది. ఉద్యోగుల గరిష్ట కనిష్టవేతనాల మధ్య వ్యత్యాసంవల్ల అధ్యయన సంఘం తన విచారాన్ని వ్యక్తం చేసింది.

నెలకు రనీసం 125 రూపాయలు, గరిష్ట పరిమితిలో 2500 రూపాయలు వేతనాలుండాలని సలహా ఇచ్చింది.

ఈ అధ్యయన బృందం తన రిపోర్టును ఇటీవల పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షులు శ్రీ హనుమంతయ్యకు సమర్పించింది.

రాష్ట్రపరిపాలన ఏవిధంగా జరుగుతున్నదో అవగాహన చేసుకొనేందుకు రాజ్యాంగంలోని 167 వ అర్టికల్‌క్రింద అధికారాలు ఉపయోగించుకొనేందుకు గవర్నర్లకు అధికారాలు ఇవ్వాలి.

అయితే తన బాధ్యతలను నిష్పాక్షికంగాను, సమర్థవంతంగాను నిర్వహించేందుకు గవర్నర్‌గా నియమించబడేవ్యక్తి ప్రజాజీవితంలో ఎంతో మైన ఉన్నతమైన అనుభవం గడించివుండాలి. ఏ రాజకీయ పక్షంతోను సంబంధా లుండరాదు. ఆపరాష్ట్రపతి. రాష్ట్రపతి పదవులకు తప్ప మరే ఇతర ప్రభుత్వ పదవులకు అర్హుడై ఉండరాదు అని బృందం సిఫార్సులో పేర్కొంది.

కేంద్ర రాష్ట్ర అధికారాలు రాజ్యాంగ ఏషయమై పూర్తి వివరణ ఉండాలనీ, రాజ్యాంగ బద్ధంగా అవి పటిష్టంగా నిర్వర్తింపబడాలనీ ఈ బృందం సిఫార్సు చేసింది.

స్థానికపాలనలకు సంబంధించి అనాఖతో 12 సంవత్సరాల అనుభవం లేనిదే కలెక్టరుగా గాని, పోలీసు శాఖలో సూపరింటెండెంట్ తదితర పదవులతోగాని వ్యక్తులను నియమించరాదని తెలిపింది.

పంచాయతీ రాజ్ విధానంలో గ్రామాలలో ఎన్నికల మూలంగా కక్షలు, మురాలు పెరుగుతున్నందున గ్రామ పంచాయతీ విధానంలో మార్పు చేయాలని సూచించింది.

పంచాయతీ ఎన్నికలను పోటీలేని దళ భాస్తుదార్లకు కనీసం 20మందిచేత ప్రతిపాదింపబడి మరొక 20 మందిచే బలపర్చబడాలని సూచించింది.

ప్రస్తుతం ప్రభుత్వశాఖలలో ఉద్యోగులకు వేతనాలు అలవెన్సులకు అతి హెచ్చు ధనం దునా గావించబడుచున్నదని ఒక రాష్ట్రంలో ఆదాయంలో మూడవ వంతుకన్న ఎక్కువ భర్చు ఇందు నిమిత్తమై ఉండరాదని ఆ బృందం సిఫార్సు చేసింది.

ఒక రాష్ట్రంలో 70 శాతం వరకు కూడా ఈ భర్చు పెరిగిందని బృందం తెలిపింది.

సహకార సంస్థలు పూర్తిగా స్వయంప్రతిపత్తులలోనే సాగాలని అధికారుల అధికారాలు అందులో ఉండరాదని తెలిపింది.

సర్వీసులో ఉన్నవారిని ప్రస్తుతం విభజించిన విధంగా ఒకటి, రెండు, మూడు, నాలుగు తరగతి ఉద్యోగులనీ, ఎన్. జి.సీలు,గెజిటెడ్ అను రకాలైన విభజనలను రద్దుచేయాలనీ ఒకేవిధంగా గ్రేడ్ చేయబడి వేతన స్కేళ్ళ విధానం ఏర్పరచాలనీ, అనుభవం, పనితీరు దార్యతలు, విజ్ఞానం, నిపుణతల ప్రాతిపదికపై ఈ విభజన జరగాలని సిఫార్సు చేసింది. అన మర్థులు, అనీతిపరులైన ఉద్యోగులపై చర్యలు తీసుకొనేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పరచాలని తెలిపింది.

ప్రభుత్వసర్వీసులో అందులోనూ కేంద్ర సర్వీసులలో ఉద్యోగులను తీసుకొనే పద్ధతిని పూర్తిగా మార్చాలని సిఫార్సు చేసింది.

పరిపాలనలో లోపాంపల్ల ప్రజలకు వెలువడుతున్న ఇబ్బందుల పట్ల ఈ బృందం తన ఆందోళనను వ్యక్తం చేసింది.

ప్రజా జీవితంలో స్వచ్ఛతను సమైక్యతను ఏర్పరచేందుకు కోడ్‌పాత్, లాబీయిస్ట్ వగైరా సంస్థలను ఏర్పరచాలని సిఫార్సు చేసింది.

జూట్ అడ్వాన్సులపై పరిమితులు

బొంబాయి, అక్టోబరు 28

ముడి జనపనార, అదితర జనపనార వస్తువులపై జనపనార మిల్లులు కాక, ఇతరులకు ఇచ్చే అడ్వాన్సులను క్రమబద్ధం చేయవలసిందిగా రిజర్వుబ్యాంక్ ఈ నెల 26 వ తేదీన అన్ని షెడ్యూల్డ్ బ్యాంకులకు తెలియజేసింది.

మిల్లులకు కాక, ఇతరులకు ముడి జనపనారపై ఇచ్చే అడ్వాన్సులపై రిజర్వు బ్యాంక్ 3 నెలలపాటు పరిమితులను విధించింది.

రాజస్థాన్ కరువు పరిశీలన బృందం

తోడ్‌పూర్, అక్టోబరు 28

రాజస్థాన్‌లోని తోడ్‌పూర్, జైసల్మీర్, బీకనీర్ జిల్లాల కరువు పరిస్థితిని పరిశీలించేందుకు 10 మంది సభ్యులగల కేంద్ర పరిశీలక బృందం నేడు ఇక్కడకు చేరుకున్నది. ఈ బృందానికి ప్రజాళికా సంఘ సలహాదారుడు శ్రీ సి. యస్. రామచంద్రన్ నాయకత్వం వహిస్తున్నారు.

రాష్ట్ర కరువునివారణ పనులలో పాల్గొంటున్న అధికారులను, సహాయ కమిషనర్లను ఈ బృందం కలుసుకున్నది. కరువు పరిస్థితిపై రాష్ట్రప్రభుత్వం ఒక మెమొరాండంను అధ్యయనబృందానికి ఇచ్చింది. "రాజస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కేంద్రానికి సిఫార్సు చేస్తామని శ్రీరామచంద్రన్ తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వానికి అధ్యయన బృందం త్వరలోనే తుది రిపోర్టును సమర్పిస్తుందని ఆయనే తెలియచేశారు.

ఆలిండియా రేడియో డైరెక్టర్ల వార్షిక సమావేశం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఆలిండియా రేడియో వంటి జాతీయస్థాయి నిర్వహించే కార్యక్రమాలు దేశంలోని వివిధ భాషలకు చెందిన ప్రజలందరి గౌరవానికి, సున్నితమైన విశ్వాసానికి పాత్రత పొందేవిగా ఉండాలని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడిక్కడ ఉద్బోధించారు.

అయిన ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ల 40 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పై విధంగా చెప్పారు.

యువకులకు, సరిహద్దు ప్రజలకు అలిండియారేడియోలో అదనంగా మరికొన్ని కార్యక్రమాలు ఉండాల్సిన ఆవశ్యకతను గూర్చి ఆయన నొక్కి చెప్పారు. జాతీయతాభావన, భిన్నత్వంలో ఏకత్వం, భారత సాంస్కృతిక సంపన్నతలను దోహదంకల్గించేవిగా ఆ కార్యక్రమాలుండాలని ఆయన అన్నారు.

యువజనులకు శ్రీ లిమాయే విజ్ఞప్తి

లక్నో, అక్టోబరు 28

ఆరోగ్యకరమైన రాజకీయాలలో పాల్గొనవలసిందిగా, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ లిమాయే, విద్యార్థులను, యువజనులను కోరారు. స్వార్థపర రాజకీయాలకు, నాయకులకు దూరంగా వుండవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులలో పెరుగుతున్న క్రమశిక్షణా రాహిత్యంపై శ్రీ లిమాయే తన ఆందోళనను వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రుల భవనాల నిర్వహణ ఖర్చులను నిర్వహించేందుకు ప్రజల డబ్బును దుర్వినియోగ పరుస్తున్నారని లక్నో యూనివర్శిటీ విద్యార్థులనమావేశంలో ప్రసంగిస్తూఅన్నారు. రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం వ్యయపరుస్తున్నదానికన్న ప్రధాన మంత్రి ఎప్పుడూ ఖర్చుచేస్తున్నారని ఆయన అన్నారు.

జపాన్ విదేశాంగ మంత్రి రాజీనామా

ప్రధాని పదవికి పోటీ చేసేందుకు

టోక్యో, అక్టోబరు 29

జపాన్‌లో అధికారపార్టీ లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ అధ్యక్ష పదవికి జపాన్ ప్రధాని ఇసాకుసాటోతో పోటీ చేసేందుకు జపాన్ విదేశాంగ మంత్రి టాకియోమికి నేడు తన మంత్రిపదవికి రాజీనామా చేశారు.

నవంబరు 27 న జరగబోయే పార్టీల మహాసభలో ఈ ఎన్నికలు జరుగుతాయి.

జపాన్‌లో అధికారపక్ష అధ్యక్షుడే దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరిస్తారు. కాబట్టి మికి ప్రధాని పదవికి కూడా ప్రచారం చేయబడుతున్నారు.

61 సంవత్సరాల మికి తన రాజీనామాను ప్రధానికి అందించారు. సాటో ఆ రాజీనామాను ఆమోదించారు. మికి అనంతరం మరొకరు విదేశాంగ కార్యకలాపాలు నిర్వహించేంతవరకు ఆ పదవిలోనే వుండాల్సివచ్చిందిగా సాటో మికిని కోరారు.

సాటో పార్టీ అధ్యక్షులుగా 1964 నవంబరులో ఎన్నికయ్యారు. సాటోకు ముందు హయాటో ఇకెడా ఆ పదవిలో ఉండేవారు. అయితే ఇకెడా కాన్సరు మూలంగా ఆపదవికి రాజీనామా చేశారు. ఆ జబ్బుతోనే ఆయన మరణించారు కూడా.

వీరు 1968 డిసెంబరులో సాటో మంత్రివర్గంలో మంత్రిగా వచ్చారు.

అంతర్జాతీయ వాణిజ్య పరిశ్రమల మాజీ మంత్రి షిగెసాబురో మాయో తను అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేస్తున్నానని ప్రకటించగానే మికికూడా పోటీ చేయవచ్చునని అభిజ్ఞ వర్గాలు అభిప్రాయపడ్డాయి.



లింటాస్-RX. 35H-145 TL

Subscription Campaign

SOVIET UNION — Illustrated Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
SOVIET WOMAN — Monthly Magazine — 1 - Year 5.00; 2 - Year 7.00; 3 - Year 10.00
MOSCOW NEWS — Weekly Newsmagazine — 1 - Year 4.50; 2 - Year 7.00; 3 - Year 9.00
SPORT USSR — Sports Monthly — 1 - Year 4.00; 2 - Year 6.00; 3 - Year 8.00
SOVIET FILM — Screen Monthly — 1 - Year 8.00; 2 - Year 12.00; 3 - Year 16.00
Culture and LIFE — Cultural Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
INTERNATIONAL AFFAIRS — Foreign Affairs Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
SOVIET LITERATURE — Literary Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
NEW TIMES — Political Weekly — 1 - Year 6.00; 2 - Year 9.00; 3 - Year 12.00

GIFT
12-sheet multi-coloured calendar 1969 depicting Folk Dances of the USSR. 2-year and 3-year subscribers will receive, in addition, calendar for 1970 and 1970, 1971 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

A WINDOW ON THE SOVIET UNION

COMPETITION — 1969

	GIFT
Collectors of 50 to 250 subscribers	A Diary for 1969
Collectors of 251 to 500 subscribers	Alarm Clock
Collectors of 501 to 800 subscribers	Electric Shaver
Collectors of 801 to 1500 subscribers	Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers	Camera
Collectors of above 2500 subscribers	Transistor Radio

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR
All the above collectors will receive, in addition, a Diary for 1969.

SUBSCRIBE NOW

ADMARK

Visalaandhra Publishing House
Eluru Road Centre :: Vijayawada-2

Visalaandhra Book House
Sultan bazar :: Hyderabad

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ : కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు : నేదురుమల్లి జీవన్. ముద్రణ : సంతరావు ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 1.